మంచిమాట
గొంతు పెంచడం కాదు
నీ మాట విలువ పెంచుకో. వాన
చినుకులకే తప్ప ఉరుములకు
పంటలు పండవు.

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 27 బుధవారం, అక్టోబర్ 22, 2025 , పేజీలు - 12 వెల : 2/-


## మార్చి నాటికి మావోయిజం అంతం

మావోయిజంపై పోరులో భద్రతా దళాలది కీలక పాత్ర అన్న రాజ్‌నాథ్

ఒకప్పటి రెడ్ కారిడార్లు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా మారాయని వ్యాఖ్య

ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు

పోలీసు సంస్మరణ దినోత్సవంలో అమరవీరులకు నివాళులు




## జపాన్ చరిత్రలో కొత్త శకం..

### తొలి మహిళా ప్రధానిగా సనా తకాయిచి!

పార్లమెంట్ దిగువ సభలో సునాయాసంగా నెగ్గిన తకాయిచి

సంకీర్ణం నుంచి వైదొలగిన కొమెయిటో పార్టీ

జపాన్ ఇన్నోవేషన్ పార్టీతో ఎల్‌డీపీ కొత్త పొత్తు




సర్కార్‌కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్

## ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

### బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్, అక్టోబర్ 21:** బస్తీలో ఉండే ప్రజ లకు సుస్తీ చేసి నయం చేసే విధంగా.. కేసీఆర్ బస్తీ దవాఖా నలు ప్రారంభించారని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తుచే శారు. కాం గ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను ఆయన సందర్శించి మాట్లాడారు. 'బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖా నలను బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించడం జరిగింది.' అని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖా నలు ఏర్పాటు చేస్తే..ఒక్క హైదరాబాదులోనే 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశామని హరీశ్ చెప్పారు. తమ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళమని పేర్కొన్నారు. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్ లకే రిపోర్టులు పంపించే వాళ్ళమని వివరించారు. ఆరు నెలల నుండి జీతం రావడం లేదని.. స్టాఫ్ నర్స్ దేవమ్మకు ఐదు నెలల నుండి జీతం రాలేదు అని ఆమె చెబుతుందన్నారు. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటని ఎద్దేవా చేశారు. ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. 40 రకాల మందులు సప్లై లేదని హరీశ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని ఆరోపించారు.




## ఏపీ వ్యవసాయానికి ఆస్ట్రేలియా అండ..

- ఆస్ట్రేలియాలోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేశ్
- ఏపీ వ్యవసాయ ఆధునికీకరణకు సహకరించాలని వర్సిటీ యాజమాన్యానికి విజ్ఞప్తి
- వాతావరణాన్ని తట్టుకునే పంటలు, ఫార్మింగ్‌పై కలిసి పనిచేయాలని ప్రతిపాదన
- ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీతో భాగస్వామ్యం కావాలని సూచన

సిడ్నీ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి, రైతులను బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రఖ్యాత వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీని (డబ్ల్యూఎస్‌యూ) సందర్శించి, వర్సిటీ సీనియర్ ప్రతినిధులు, వ్యవసాయ టెక్నాలజీ పరిశోధకులతో మిగతా 2లో...

## ప్రత్యేక కోర్టు ద్వారా లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణ

### కందుకూరు నియోజకవర్గంలో లక్ష్మీ నాయుడు హత్య కేసుపై సీఎం సమీక్ష

ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశం

నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం

ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకానికి ఉత్తర్వులు




తెలంగాణ పోలీసులు

## దేశంలోనే అగ్రస్థానం

### పోలీసు అమరవీరుల దినోత్సవంలో రేవంత్ రెడ్డి

విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడిన సీఎం

అమరవీరుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా



హైదరాబాద్,అక్టోబర్ 21

మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసి, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో పలువురు మావోయిస్టులు లొంగిపోతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.మిగతా 2లో...

## సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఏపీ నేత రామకృష్ణ

చండీగఢ్ జాతీయ మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నిక

ఇంతకాలం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన రామకృష్ణ

ఏపీ సీపీఐకి నూతన కార్యదర్శిగా ఈశ్వరయ్య ఏకగ్రీవం



అమరావతి,అక్టోబర్21

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటిదాకా సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కె. రామకృష్ణ ఇప్పుడు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 2లో...


## ఆ ధైర్యం మీకు లేదా?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్




తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం అసంభవం

## బాంబు పేల్చిన ఖర్గే



**హైదరాబాద్, అక్టోబర్ 21:** తెలంగాణ లో కాంగ్రెస్ మళ్లీ అధికా రంలోకి రావ డం అసంభవం. రేవంత్ రెడ్డికి ముఖ్య మంత్రిగా అవకాశం ఇస్తే సర్వనాశనం చేసిండు. ఇదేదో ప్రతిప క్షాలు చెప్పిన మాటలు కాదు. స్వయం గా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పిన మాటలు! తనను కలిసిన అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే తన బాధను పంచుకున్నారట. ఈ మేరకు సీనియర్ జర్నలిస్ట్, సౌత్ ఫస్ట్ ఎడిటర్ వాసు సంచలన విషయాలను బయటపె ట్టారు.సౌత్ ఫస్ట్ ఎడిటర్ తెలిపిన వివరాల ప్రకారం. రేవంత్ రెడ్డి గ్యారెం టీల మిగతా 2లో...

## రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్.

నివేదికను సమర్పించాలని డీజీపీకి కీలక ఆదేశాలు

నవంబర్ 24వ తేదీ లోగా నివేదిక అందించాలని డీజీపీకీ ఆదేశం

ఆత్మరక్షణ కోసం జరిపిన కాల్పుల్లో రియాజ్ చనిపోయినట్లు ప్రకటించిన డీజీపీ



హైదరాబాద్,అక్టోబర్ 21

నిజామాబాద్ కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నివేదికను సమర్పించాలని డీజీపీకీ ఆదేశాలు జారీ చేసింది. మిగతా 2లో...

# ఏపీ వ్యవసాయానికి ఆస్ట్రేలియా అండ..

(మొదటి పేజీ తరువాయి)

కీలక సమావేశం నిర్వహించారు. ఏపీ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు తమతో కలిసి పనిచేయాలని లోకేశ్ వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయాలి. వాతావరణ మార్పులను తట్టుకునే పంటల అభివృద్ధి, ప్రెసిషన్ ఫార్మింగ్ వంటి రంగాల్లో మీ నైపుణ్యాన్ని మా రైతులకు అందించాలి" అని కోరారు. స్మార్ట్ ఫార్మింగ్, అగ్రి-టెక్ ఆవిష్కరణలపై రైతులకు, వ్యవసాయ నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్మార్ట్ నీటిపారుదల వ్యవస్థలు, కృత్రిమ



మేధస్సు (ఏఐ) ఆధారిత వ్యవసాయ పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటులో సహకరించాలని కోరారు. రాష్ట్రంలో స్థిరమైన వ్యవసాయ విధానాల రూపకల్పనకు పరిశోధన ఆధారిత సూచనలు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై వర్సిటీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తమ విశ్వవిద్యాలయం స్థిరమైన అభివృద్ధిలో ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని ప్రపంచంలోని టాప్ 2 శాతం విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందిందని వారు వివరించారు. ఇప్పటికే ఐఐటీల వంటి భారతీయ సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. తమ అనుబంధ సంస్థ హాక్స్‌బరీ ఇన్ స్టిట్యూట్ ఫర్ ద ఎన్విరాన్‌మెంట్... భూసారం, నీటి యాజమాన్యం వంటి అంశాలపై విస్తృత పరిశోధనలు చేస్తోందన్నారు. ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీలను ఉపయోగించి పంట దిగుబడులను పెంచడంపై దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నేడు నిర్వహించిన 'పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం'లో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, ముందుగా పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి పోలీసులు ఒక నమ్మకాన్ని, భరోసాను ఇస్తారని కొనియాడారు. ప్రజల శాంతిభద్రతల కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక 16 వేల కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు విద్య, ఆర్థిక విషయాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశంలోనే అత్యధిక పరిహారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్, డ్రగ్స్ వంటి కొత్త తరహా నేరాలు పుట్టుకొస్తున్నాయని, వాటిని ఎదుర్కోవడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని సీఎం ప్రశంసించారు. డ్రగ్స్‌పై పోరాటానికి 'ఈగల్ టీమ్'ను, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పోలీసులు స్వేచ్ఛగా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# జపాన్ చరిత్రలో కొత్త శకం..

## తొలి మహిళా ప్రధానిగా సనా తకాయిచి!

జపాన్ రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా కన్జర్వేటివ్ నేత సనా తకాయిచి (64) ఎన్నికై చరిత్ర సృష్టించారు. మంగళవారం పార్లమెంట్ దిగువ సభలో జరిగిన ఎన్నికల్లో ఆమె విజయం సాధించారు. గత నెలలో ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహిస్తూ షిగెరు ఇషిబా రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.
పార్లమెంటులోని 465 స్థానాలున్న దిగువ సభలో జరిగిన ఓటింగ్‌లో సనా తకాయిచికి 237 ఓట్లు లభించాయి. దీంతో ఆమె మెజారిటీ మార్కును సునాయాసంగా దాటారు. ఎగువ సభ ఆమోదం కూడా పొందిన తర్వాత, ఈ సాయంత్రం ఆమె జపాన్ 104వ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చక్రవర్తిని కలిసిన అనంతరం ఆమె అధికారికంగా బాధ్యతలు చేపడతారు.
చైనా విధానాలపై తీవ్ర విమర్శలు చేసే వ్యక్తిగా గుర్తింపు పొందిన తకాయిచి, గతంలో హెవీ మెటల్ డ్రమ్మర్‌గా కూడా పనిచేశారు. అక్టోబర్ 4న అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ) అధ్యక్షురాలిగా ఆమె ఎన్నికయ్యారు. అయితే, ఆమె కన్జర్వేటివ్ భావాలు, పార్టీలోని నిధుల కుంభకోణం కారణంగా పాత మిత్రపక్షమైన కొమెయిటో పార్టీ సంకీర్ణం నుంచి వైదొలిగింది. ఈ పరిణామంతో ఎల్‌డీపీ.. సంస్కరణవాద, మితవాద పార్టీ అయిన జపాన్ ఇన్నోవేషన్ పార్టీ (జేఐపీ)తో సోమవారం సాయంత్రం కొత్త పొత్తు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా తకాయిచి మాట్లాడుతూ "జపాన్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తానని, భావి తరాలకు బాధ్యత వహించే దేశంగా జపాన్‌ను తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. ఆమె సొంత పట్టణమైన నారాలో ఒక విశ్రాంత ఉద్యోగి మాట్లాడుతూ "ఆమె మహిళ అయినా చాలా గట్టి మనస్తత్వం ఉన్న వ్యక్తి. ఏది ఒప్పో, ఏది తప్పో స్పష్టంగా చెప్పగలరు" అని తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

### మోదీ శుభాకాంక్షలు

**బంధాన్ని మరింత బలోపేతం చేద్దామని పిలుపు**



జపాన్ దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకాయిచి ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రక ఘట్టంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సనే తకాయిచితో కలిసి పనిచేసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ మంగళవారం తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రత్యేక పోస్ట్ చేశారు. భారత్, జపాన్ మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో, అలాగే ప్రపంచవ్యాప్తంగా శాంతి, సుస్థిరత, శ్రేయస్సును నెలకొల్పడంలో ఇరు దేశాల బంధం అత్యంత కీలకమని ఆయన తన పోస్టులో అభిప్రాయపడ్డారు.

# మార్చి నాటికి మావోయిజం అంతం

దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు. ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

**తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం అసంభవం**

# బాంబు పేల్చిన ఖర్గే

అమలులో ఘోరంగా విఫలం అయ్యాడని ఖర్గే విమర్శించారట. పరిపాలన గాడి తప్పిందని ప్రజలు అనుకుంటున్నారని. మంత్రుల మధ్య కీచులాటలు, వాటాల పంపకాల లొల్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చిందని ఆవేదన చెందారట. బీసీ రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ సరిగ్గా హ్యాండిల్ చేయకపోవడం వల్ల మన పరిస్థితి రెండిటికి చెడ్డ రేవడి అయ్యిందని



కాంగ్రెస్ ఎమ్మెల్యేల దగ్గర ఖర్గే వాపోయారట. హ్యాండిల్ చేయకపోవడం వల్ల మన పరిస్థితి రెండిటికి చెడ్డ రేవడి అయ్యిందని కాంగ్రెస్ మొదటి నుంచి పార్టీలో అందరినీ కలుపుకొని పోలేదని.. ఇతర పార్టీలతో కూడా సరిగ్గా సమన్వయం చేసుకోలేదని ఖర్గే అన్నారని సమాచారం. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యిందనే సంకేతాలు వెళ్తున్నాయని.. అది పార్టీకి తీవ్ర నష్టం చేసిందని తెలిపారట. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి దన్నుగా ఉన్న రెడ్లు, దళితులు ఈ అంశం వల్ల మనకు దూరం అయ్యారని పేర్కొన్నారట.. పోనీ బీసీలు అయినా మనకు దగ్గర అయ్యారా అంటే అదీ లేదు.. రేవంత్ చేసిన నిర్వాకం వల్ల అన్ని కులాల వాళ్లూ కాంగ్రెస్ మీద ఆగ్రహంగానే ఉన్నారని మండిపడ్డారట. అనవసరంగా రేవంత్ ఇందులోకి రాహుల్ గాంధీ పేరును లాగాడని. ఇది రాహుల్ ఇమేజ్‌ను కూడా డ్యామేజ్ చేసిందని బాధపడ్డారట..

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి?



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరుల ఒదరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళ వారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపా వళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు. అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నారని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు. తగ్గించాలని.. మెరుగైన ఆరోగ్యం కోసం యోగా చేయాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇక దీపావళికి సరికొత్త అర్థాన్ని ప్రధాని మోదీ తెలిపారు.

# సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఏపీ నేత రామకృష్ణ

**ఏపీ సీపీఐకి నూతన కార్యదర్శిగా ఈశ్వరయ్య ఏకగ్రీవం**

(మొదటి పేజీ తరువాయి)



చండీగఢ్‌లో జరిగిన పార్టీ జాతీయ మహాసభల్లో ఈ నియామకం జరిగింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా ఆయనకు లభించిన గుర్తింపు ఈ పదవికి దోహద పడింది. రామకృష్ణ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడంతో, ఏపీ సీపీఐ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. అటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పదవిని కూడా పార్టీ భర్తీ చేసింది. ఏపీ సీపీఐ కార్యదర్శిగా జి. ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆగస్టులో ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభల్లోనే నూతన కార్యదర్శి ఎన్నిక పూర్తి కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. జాతీయ మహాసభల తర్వాతే ఈ నియామకం ఉంటుందని అప్పట్లో పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. దాని ప్రకారమే తాజా ఎన్నిక జరిగింది. ఇప్పటిదాకా రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించిన కె. రామకృష్ణ మూడు పర్యాయాలు ఈ పదవిని చేపట్టడంతో, పార్టీ నిబంధనల ప్రకారం ఆయన కొనసాగేందుకు వీల్లేదు. దాంతో, ఆయన స్థానంలో ఈశ్వరయ్యను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

# ప్రత్యేక కోర్టు ద్వారా లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణ

**కందుకూరు నియోజకవర్గంలో లక్ష్మీ నాయుడు హత్య కేసుపై సీఎం సమీక్ష**

అమరావతి, అక్టోబర్21

నెల్లూరు జిల్లా దారకానిపాడులో ఇటీవల జరిగిన లక్ష్మీనాయుడు హత్య కేసు విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఆయన, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఆయన హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, లక్ష్మీనాయుడు హత్య అత్యంత అమానుషమని, ఈ కేసు విచారణను ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించి, వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. కేసు వాదనల కోసం ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి వ్యవహారాలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.?

# పెట్టుబడుల వేట

(మొదటి పేజీ తరువాయి)

కేవలం మూడు రోజుల్లోనే ఏకంగా 25 సమావేశాల్లో పాల్గొంటూ, రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకురావడమే ప్రధాన అజెండాగా ముందుకు సాగనున్నారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సు (పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్) విజయవంతమే ధ్యేయంగా ఈ పర్యటన సాగనుంది.

**పర్యటన షెడ్యూల్ ఇలా...**

ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబర్ 22న ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి దుబాయ్‌కు బయల్దేరి, భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు అక్కడికి చేరుకుంటారు. దుబాయ్‌లో అడుగుపెట్టిన వెంటనే ఆయన తన అధికారిక కార్యక్రమాలను ప్రారంభిస్తారు.
మూడు రోజుల పర్యటనలో ప్రభుత్వ ప్రతినిధులతో 3 సమావేశాలు, పారిశ్రామికవేత్తలతో 14 వన్-టు-వన్ భేటీలు, రౌండ్ టేబుల్ సమావేశాలు ఉంటాయి. వీటితో పాటు 2 సైట్ విజిట్స్, 2 మీడియా ఇంటర్వ్యూలు, సీఐఐ ఆధ్వర్యంలో ఒక రోడ్‌షో, తెలుగు ప్రవాసులతో మరో సమావేశం సహా మొత్తం 25 కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ప్రతిరోజూ దాదాపు ఐదారు సమావేశాలు ఉండేలా పర్యటనను పకడ్బందీగా రూపొందించారు. పర్యటనలో భాగంగా తొలిరోజైన 22న చంద్రబాబు ఐదు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ వంటి సంస్థల అధినేతలతో ఆయన వన్-టు-వన్ భేటీలు నిర్వహిస్తారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా ఇండస్ట్రియల్ పార్కులు, ఐటీ, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, పోర్టులు, షిప్ మేనేజ్‌మెంట్ వంటి కీలక రంగాల్లో రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు. అనంతరం, ఆయన 'మ్యూజియం ఆఫ్ ది ఫ్యూచర్'ను సందర్శిస్తారు. అక్కడ 'జర్నీ టు 2071' థీమ్‌తో ఏర్పాటు చేసిన స్పేస్ ట్రావెల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను, భవిష్యత్ టెక్నాలజీ సొల్యూషన్స్‌ను పరిశీలిస్తారు.

# రియాజ్ ఎన్‌కౌంటర్‌ను సుమోటోగా స్వీకరించిన మానవ హక్కుల కమిషన్.

(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాద్‌లో జరిగిన సంఘటన గురించి వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను మానవ హక్కుల కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. నిందితుడు రియాజ్ సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కుని పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను మరణించాడని పోలీసులు చెబుతున్నారు. ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పుల్లో నిందితుడు రియాజ్ మృతి చెందినట్లు డీజీపీ కూడా ప్రకటించారు. రియాజ్ ఎన్‌కౌంటర్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద జీవించే హక్కుకు సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని ఈ సందర్భంగా మానవ హక్కుల కమిషన్ పేర్కొంది. నవంబర్ 24వ తేదీ లోగా ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను, కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదికను అందజేయాలని డీజీపీని ఆదేశించింది.
అక్టోబర్ 17న నిజామాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను రౌడీషీటర్ రియాజ్ పొడిచి చంపాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రియాజ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళుతుండగా రియాజ్ కత్తితో దాడి చేశాడు. కానిస్టేబుల్ ప్రమోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ క్రమంలో రియాజ్‌ను ఆదివారం

# ఆ ధైర్యం మీకు లేదా

**హైదరాబాద్, అక్టోబర్ 21:** కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరు చేర్చ టం సిగ్గు చేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగ ళవారం ఇబ్ర హీంనగర్‌లోని బస్తీ దవాఖానను సందర్శి ంచిన కేటీఆర్. పేషెంట్‌ల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ. దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని ఎవ రు చెప్పారని ప్రశ్నించా రు. ఏ పార్టీలో ఉన్నామో దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు చెప్పాలని డిమాండ్ చేశా రు. కాంగ్రెస్ పార్టీకి నీతి ఉందా అంటూ నిలదీ శారు. పార్టీ మారి నోళ్ళకు సిగ్గు లేదని. ఏ పార్టీ లో ఉన్నామో చెప్పే ధైర్యం లేదంటూ మండిప డ్డారు. రాజకీ యాలు కాదని. ప్రజల ప్రాణాల ను ముఖ్య మంత్రి పట్టించుకోవాలని హితవుపలి కారు. మున్సిపల్ మంత్రి లేక.. పట్టిం చుకునే వారు లేక హైదరాబాద్ అనాథగా మారింద న్నారు. హైదరాబాద్ సిటీ చెత్త చెదారంతో నిండి పోయిందని విమర్శించారు. బస్తీ దావా ఖాన సిబ్బందికి జీతాలు ఇవ్వాలని. ఆశా వర్క ర్లు, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచా లని డిమాండ్ చేశారు.

# ద్విచక్రవాహనం చోరీ



**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు పట్టణ శివారు కొత్త నారాయణ పురంలోని టపాసుల విక్రయ కేంద్రం వద్ద సోమవారం ద్విచక్రవాహనం చోరీకి గురైంది. వివరాలిలా ఉన్నాయి. పేరువంచ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన గ్లామర్ బైక్‌పై స్థానిక వినాయక ఫైర్ వర్క్స్‌లో దీపావళి సామాను కొనుగోలు చేసి తిరిగి వెళ్లేందుకు తన ద్విచక్రవాహనం కోసం చూడగా, అది కన్పించకపోవడంతో బిత్తరపోయాడు. వెంటనే ఫైర్‌వర్క్స్ వారి సిసి ఫుటేజ్ పరిశీలించగా, టోపీ ధరించిన ఓ అగంతకుడు దర్జాగా ద్విచక్రవాహనాన్ని తీసుకెళ్లినట్లు కన్పించింది. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ ఎం హరిత పిలుపు
- ఈ నెల 25వ తేదీతో ముగియనున్నది



**చర్చ:- కరీంనగర్. రాజన్న సిరిసిల్ల** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగియనున్నది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఎం హరిత ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు
- ఈనెల 25 తో ముగియనున్న సర్వే



**చర్చ కరీంనగర్, అక్టోబర్ 21 :** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నందునఅనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన ఐఎన్‌టీయూసీ



**చర్చ, సత్తుపల్లి:** పట్టణ పరిధిలోని పీ.వీ.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించే కమ్యూనిటీ హాల్ పనులను ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా కాలనీలో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని, ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, సెంట్రల్ కమిటీ నాయకులు మల్లారపు కొమరయ్య, పిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, సత్తార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్, నాయకులు మురళి, మోసిన్, షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్









**చర్చ:- కరీంనగర్. పెద్దపల్లి:**
శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

- కన్నుల పండగగా సాగిన లక్ష్మీ కుబేర హెూమం, దీపావళి పూజ కార్యక్రమాలు
- నవరాత్రుల్లో అమ్మవారికి అలంకరించిన నోట్లు భక్తులకు పంపిణీ
- అమ్మవార్ల దర్శనం కోసం అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రాకతో జనసంద్రంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయం





**చర్చ:- కరీంనగర్**
దీపావళి పర్వదినం సందర్భంగా కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో దీపావళి పండగ పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన త్రయోదశి సందర్భంగా అమ్మవార్లకు నాణాలతో పూజ, పుష్పాభిషేకం, అమ్మవార్లకు మహాభిషేకం, మంగళ ద్రవ్యాభిషేకం నిర్వహించారు. నరక చతుర్దశి , దీపావళి సందర్భంగా అమ్మవార్లకు మహాహారతి, లక్ష్మి కుబేర హెూమం, పూర్ణాహుతి చేపట్టారు. ఆయా వేడుకలను తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయంలో సందడి వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లకు అలంకరించిన కరెన్సీ నోట్లు, గాజులు, కుంకుమ మరియు అమ్మవారి ఫోటో దీపావళి – లక్ష్మి కుబేర హెూమం సందర్భంగా పూర్తిస్థాయిలో ఆలయ నిర్వాహకులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ అందజేశారు. దీపావళి రోజున శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించడం వల్ల సంపద, శ్రేయస్సు, ఐశ్వర్యం తమకు లభిస్తుందనే అత్యంత విశ్వాసం భక్తులకు ఉండడంతో అమ్మవారికి అలంకరించిన కరెన్సీ నోట్లు మహా ప్రసాదంగా భావించి, సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే దీపావళి పర్వదినం మహెూత్సవ వేడుకల కోసం దేవాలయంలో చేపట్టిన పూల, విద్యుత్ దీపాల అలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**చర్చ :- కరీంనగర్** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయాలని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ జిల్లాలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు చెపట్టబోయే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జనం బాట కార్యక్రమ ఇంచార్జ్ మరియు జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు ఖిల్లా అని అటువంటి కరీంనగర్ జిల్లాలో కవితమ్మ చేపట్టే జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రతి జాగృతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని భవిష్యత్తులో జాగృతి బలోపేతం కోసం కవితక్క కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి మేధావులతో, కవులు కళాకారులతో, వ్యాపార వర్గాలతో, కుల సంఘాల నాయకులతో, ఉద్యోగాలు, నిరుద్యోగులతో సమావేశమై వారి సలహాలు, సూచనల మేరకు తెలంగాణ జాగృతిని ఈ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చబోతుందని వారు అన్నారు. కవితక్క కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడి సమస్యలను తెలుసు కోవడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిస్థితులను కూడ అవగాహన చేసుకుని భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారి పర్యటన దహెూదుతుందని వారు అన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లా విచ్చేసిన రూప్ సింగ్ జిల్లా జాగృతి పక్షాన సన్మానం చేసినారు. నేటి సమావేశానికి జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మహిళా విభాగం కన్వీనర్ అంకం శివరాణి, ఆరోగ్య విభాగం కన్వీనర్ మేకల తిరుపతి, స్టూడెంట్ వింగ్ కన్వీనర్ ఎంఎ రజీ, జాగృతి జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్, పొద్దిల్ల సదసందం, తోగోటి తిరుపతి, సురేందర్ రెడ్డి, దయ్యాల ఓంప్రసాద్, సంగీతారెడ్డి, అపర్ణ, హుస్సేన్, గాలిపెల్లి రత్నాకర, పూసల పవన్, పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం: కరీంనగర్‌లో ఫ్లాగ్ డే నిర్వహణ

**- నక్సల్స్ ప్రభావ ప్రాంతంగా ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 47 మంది అధికారులకు నివాళులు**
















**కరీంనగర్ జిల్లా :** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారంనాడు 'ఫ్లాగ్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఐఏఎస్ హాజరయ్యారు. కరీంనగర్ పోలీసు కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఐఏఎస్ మాట్లాడుతూ, పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. దేశమంతా ప్రజలు పండుగలు కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షిస్తారని తెలిపారు. అటువంటి చిన్న చిన్న త్యాగాల నుండి మొదలుకొని అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నమస్సుమాంజలి తెలియజేశారు.పోలీసు కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు.దేశవ్యాప్తంగా 191 మందికి పైగా అన్ని విభాగాల పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావని కమీషనర్ పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకుంటూ ఈ నెల 31 వరకు 10 రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన పోలీస్ కమీషనర్, వారి సేవలను కొనియాడి, వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ, భీం రావు లతో పాటు కమీషనరేటులోని అధికారులు, అమరవీరుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# స్మశానవాటికలో దీపాల పండుగ





**చర్చ,భద్రాద్రి కొత్తగూడెం:** దీపావళి పండుగను హిందువులు కేవలం ఇళ్లలోనే కాకుండా తమ పూర్వజులను స్మరించుకుంటూ సమాధుల వద్ద కూడా జరుపుకున్నారు.కొత్తగూడెం పట్టణంలోని రామవరం గోధుమ వాగు సమీపం హిందూ స్మశానవాటికలో సోమవారం రాత్రి ప్రత్యేకమైన దృశ్యం కనువిందు చేసింది. కుటుంబ సభ్యులు తమ పెద్దల సమాధుల వద్ద దీపాలు వెలిగించి, పటాకులు కాల్చి, పూర్వజులకు ఇష్టమైన వంటకాలను సమర్పించారు.దీంతో స్మశానవాటిక మొత్తం దీపకాంతులతో వెలిగిపోయింది. టపాసుల శబ్దాలతో, దీపాల వెలుగులతో స్మశాన ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# కరీంనగర్ జిల్లాలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఎల్ రూప్ సింగ్**
**- రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు**



**చర్చ:- కరీంనగర్**కరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు చెపట్టబోయే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జనం బాట కార్యక్రమ ఇంచార్జ్ మరియు జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు ఖిల్లా అని అటువంటి కరీంనగర్ జిల్లాలో కవితమ్మ చేపట్టే జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రతి జాగృతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని భవిష్యత్తులో జాగృతి బలోపేతం కోసం కవితక్క కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి మేధావులతో, కవులు కళాకారులతో, వ్యాపార వర్గాలతో, కుల సంఘాల నాయకులతో, ఉద్యోగాలు, నిరుద్యోగులతో సమావేశమై వారి సలహాలు, సూచనల మేరకు తెలంగాణ జాగృతిని ఈ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చబోతుందని వారు అన్నారు.కవితక్క కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడి సమస్యలను తెలుసు కోవడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిస్థితులను కూడ అవగాహన చేసుకుని భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారి పర్యటన దహోదపడుతుందని వారు అన్నారు.రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లా విచ్చేసిన రూప్ సింగ్ జిల్లా జాగృతి పక్షాన సన్మానం చేసినారు.నేటి సమావేశానికి జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మహిళా విభాగం కన్వీనర్ అంకం శివరాణి, ఆరోగ్య విభాగం కన్వీనర్ మేకల తిరుపతి, స్టూడెంట్ వింగ్ కన్వీనర్ ఎంఎ రజీ, జాగృతి జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్, పొద్దిల్ల సదసందం, తోగోటి తిరుపతి, సురేందర్ రెడ్డి, దయ్యాల ఓంప్రసాద్, సంగీతారెడ్డి, అపర్ణ, హుస్సేన్, గాలిపెల్లి రత్నాకర, పూసల పవన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన ఈరోజు తన కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు ఆఫీస్ స్టాఫ్ అందరితో ప్రపంచ అయోడిన్ లోపం రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు

**- ఈ సందర్భంగా వారు**
**- అయోడిన్ ప్రయోజనాలు గురించి తెలుపుతూ**




**చర్చ :- కరీంనగర్**
మెదడు అభివృద్ధికి అవసరమని,శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని, గర్భిణీ స్త్రీలు మరియు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలియజేశారు.అయోడిన్ కలిగిన ఉప్పునే వాడండి– అందరి ఆరోగ్యాన్ని కాపాడండి అన్నారు. అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యల గురించి మాట్లాడుతూ గొయిటర్ (మెడ ఉబ్బరం),మానసిక మందగమనము (బుద్ధి తగ్గిపోవడం), బలహీనత, అలసట, గర్భిణీ స్త్రీలలో మృతశిశువు జననం లేదా పిల్లల్లో వికలాంగత కలుగుతుందని తెలియజేశారు. అయోడిన్ కలిగిన ఉప్పు ం ఆరోగ్యానికి మిత్రుడ న్నారు.తర్వాత పిఓ ఎన్సిడి డాక్టర్ విప్లవ శ్రీ గారు మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వాడకంలో కొన్ని జాగ్రత్త లు పాటించాలని అయోడిన్ కలిగిన ప్యాక్ ఉప్పు (15 మాత్రమే వాడలని, ఉప్పు ప్యాకెట్‌పై 'అని ఉన్నదో చూడాలని,వంట చివరిలో అయోడిన్ ఉప్పు వేయడం ద్వారా అయోడిన్ వంటలో నిల్వ ఉండి మన శరీరానికి చెందుతుందని తెలియజేశారు. కనక అందరూ తగు జాగ్రత్తలు తీసుకొని అయోడిన్ ఉప్పునే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎన్సిడి డాక్టర్ విప్లవ శ్రీ , డిటిసిఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, డిఐఓ డాక్టర్ సాజిద, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, డెమో రాజగోపాల్, డిపిఓ స్వామి, సూపర్వైజర్ పోచయ్య మరియు ఇతర ఆఫీస్ స్టాఫ్ అంద రు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్**
**- సోషల్ వెల్ఫేర్ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్**
**- మంత్రి అడ్లూరి చేతుల మీదుగా గ్రూప్ 2 అభ్యర్థులకు ఏఎస్ డబ్ల్యూ ఓ లుగా నియామక పత్రాలు అందజేత**








**చర్చ :- కరీంనగర్. పెద్దపల్లి**
బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పని చేస్తున్నారని, సీఎం అవలంబిస్తున్న ఫ్రెండ్లీ గవర్నమెంట్ పరిపాలనకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ గారు అన్నారు. గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులుగా నియమితులైన అభ్యర్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని ఎస్సీ డెవలప్మెంట్ అభివృద్ధి శాఖ మంత్రి కార్యాలయంలో నియామక పత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టాక వేలాది మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని తదనుగుణంగా అధికారులు పనిచేయాలని గ్రామీణ ప్రాంతాలలో చదువుకుం టున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమ కోసం క్రమశిక్షణతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి శ్రమిస్తే మీరు ఈ స్థాయికి వచ్చారని, మంచి పాలన అందించి ప్రభుత్వానికి, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి చదువుని ఇచ్చి మంచి భవిష్యత్తును ఇవ్వాలని మంత్రి కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బిఏఎస్) పథకానికి సంబంధించిన 25 శాతం నిధులను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఇప్పించారని అభినందించారు. హాస్టల్ విద్యార్థులకు 40% చార్జీలను 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని, సహకరించిన మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూఓ అధికారులకు అభినందనలు తెలిపారు. ఎస్సీడిడి సెక్రెటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూ ఓ అధికారులు గా నియమితులైన వారందరూ వృత్తి రీత్యా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, హాస్టల్ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని, ఇంతటితో ఆగకుండా గ్రూపు 1 అధికారులుగా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎస్సిడిడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్ తదితరులు హాజరయ్యారు. ఎస్ సి డి డి కమిషనర్ కార్యాలయ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ కార్యక్రమానికి స్వాగతం పలుకగా, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి వందన సమర్పణ చేశారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లుగా నియమితులైన వారికి సందర్భంగా మంత్రి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా నియమితులైన గ్రూప్ 2 అధికారులు మంత్రికి గారికి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపి మంత్రి ఆశీస్సులను తీసుకున్నారు

# ఆకట్టుకున్న దీపావళి చెట్టు





**చర్చ,భద్రాద్రి కొత్తగూడెం:**దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇల్లు రంగురంగుల దీపాలతో, అలంకరణలతో మెరిసిపోతోంది. అయితే భద్రాద్రి కొత్తగూడెం రామవరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దీపావళి చెట్టు స్థానికులను ఆకర్షిస్తోంది.ఇంటి ముందు సృజనాత్మకంగా అలంకరించిన ఈ చెట్టు పలు రకాల దీపాలతో వెలిగిపోతోంది. దానిని చూసేందుకు వెళ్లినవారు ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.చుట్టుపక్కల ప్రాంత ప్రజలను కూడా ఆకట్టుకుంటున్న ఈ దీపావళి చెట్టు, పండుగ ఆహ్లాదాన్ని మరింత పెంచింది.

చర్చ
తెలుగు దిన పత్రిక
బుధవారం,
అక్టోబర్ 22, 2025



# అభ్యసించాలనే తపనే - అభివృద్ధికి నాంది!

అభ్యసనం (నేర్చుకోవడం) అనేది జీవితంలో ప్రతి ఒక్కరూ, అందరూ ఆచరించే ప్రక్రియ. ఎవరైతే నేర్చుకోవాలననే తపనతో, ఇష్టంతో ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తారో, ఖచ్చితంగా ఆయా అంశాలలో ఫలితాలను సాధిస్తుంటారు. ఏదో రొటీన్ గా నేర్చుకోవాలనుకోకుండా తృష్ణ, తపనతో నేర్చుకుంటే బ్రహ్మాండమైన ఫలితాలను రాబట్టవచ్చు. అందుకే అభ్యసనం (నేర్చుకోవడం) అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ప్రధానమైనది. పుట్టినప్పటి నుంచి అభ్యసన ప్రక్రియ మొదలవుతుంది. అందుకే అభ్యసనమనేది నిరంతర ప్రక్రియ. ఆయా విషయాలను నేర్చుకోవడం వాటి గూర్చి తెలుసుకోవడం ద్వారానే ప్రవర్తనలో మార్పులు గమనించబడుతుంటాయి. అభ్యసనమంటే నూతన జ్ఞానము, వైఖరుల గూర్చి తెలుసుకుంటూ అందుకు తగు రీతుల్లో ప్రవర్తిస్తూ జీవితాలను మెరుగుపరుచుకోవడమే! ఒక్కటి మాత్రం స్పష్టం చేస్తున్నాను ః-

1. అభ్యసనం (నేర్చుకోవడం) అనేది లేకుండా వ్యక్తి జీవితంలో అభివృద్ధి, వికాసం ఉండదు. అభ్యసనం స్థిరంగా ఉండదు. గతిశీలంగా ఉంటూ గతులనూ, గతాన్ని మార్చి వేస్తుంది. అవకాశం ఇస్తే జీవిత పర్యంతం కొనసాగుతుంది. మార్పులను చూపుతుంది. 2. అభ్యసనం ద్వారా నేర్చుకున్న విషయాలను ఇతరత్రా బదిలీ చేస్తూ ఆయా అంశాలలో మరింత చక్కని ఫలితాలను సాధించవచ్చు. 3. అభ్యసనంలో కొత్త వానిని ఆదరించి ఆచరించడంతో ప్రత్యేకత గమనించబడుతుంది. 4. సరిగ్గా నేర్చుకుంటే, మన నడవడిని, ప్రవర్తనను, చివరకు మానసిక భౌతిక స్థితిని కూడా మార్చుకోవచ్చు. 5. నేర్చుకోవాలనే సంకల్పం ఉండాలే గానీ దేని నుంచైనా, ఎవరి నుంచైనా, ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. మొదట తల్లిదండ్రుల నుండి, తోబుట్టువుల నుండి, పీర్స్ నుండి, ఉపాధ్యాయుల నుండి, సమాజం నుండి, అన్నింటి నుంచి నేర్చుకోవచ్చును. నేర్చుకోవాలనే తపన కలిగి ఉండాలి. అయితే, నేర్చుకోవడం అనేది ఆషామాషీ వ్యవహారం కాదు. చురుకుగా ప్రతిస్పందిస్తూ ప్రతి చర్యలకు లోనవుతూ, చక్కని వైఖరి ఆసక్తులతో నేర్చుకుంటేనే ప్రతి ఫలాలు ఉంటాయి. ఏదో తూతూ మంత్రంగా, ఏదో మొక్కుబడిగా నేర్చుకుంటే ఫలితం ఉండదు. సరి కదా విలువైన సమయాన్ని వృధా చేసినట్లే అవుతుంది. సమయాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ఏదో నూతనంగా నేర్చుకోవాలనే తపన చూపటం విజ్ఞుల లక్షణం. ఉదాహరణ:- 2004లో నేను ఒక యువ ఐ ఏ ఎస్ (ఐఏఎస్) అధికారి వద్ద పనిచేసినప్పుడు వారి చేతిరాత ప్రణాళికల పట్ల నేను అమితంగా ఆకర్షితుడైనాను. ఆయన గారి చేతిరాత ముందు నా చేతిరాత వెలవెల పోయేది. చాలా గలీజ్గా, ఘోరంగా చేతిరాత ఉండేది. ఎలాగైనా సరే! చేతిరాతను మార్చుకోవాలనే దృఢ సంకల్పంతో చక్కని రాత నైపుణ్యాలను, పొందేలా అభ్యసించాను. అంతే ఇప్పుడు సదరు అధికారి చేతిరాత నా చేతిరాత దాదాపు ఒకేలా ఉంటాయి. అందుకే సాధన కరెక్టుగా చేస్తే ఏదైనా సాధించవచ్చని పెద్దలు ఎప్పుడో చెప్పారు. ఇక విద్యారంగంలో తరగతి గదిలో నిర్వహించబడే బోధనాభ్యాసన కార్యక్రమాలలో విద్యార్థులంతా ఆసక్తులతో పాల్గొనేటట్లు చేయడం అనేది అభ్యసనంలో అతి ముఖ్యమైనది. ప్రయోజకత లేని అభ్యసనమనేది ఉండదు. అభ్యసనకు స్వీయ చర్య అవసరం. అందుకే అభ్యసనమనేది ప్రయోజనకరమైన ప్రక్రియ. చక్కగా నిబద్ధతతో ఆయా విషయాలను నేర్చుకుంటే, ఆయా సందర్భాలలో సర్దుబాటు చేసుకుంటూ ఎదురయ్యే అడ్డంకులను తెలివితో అధిగమిస్తూ అంచలవారిగా లక్ష్యాలను సాధిస్తూ ప్రగతి ఖచ్చితంగా సాధించవచ్చు. ఇదే, నేర్చుకున్న సామర్థ్యాలకు హేతువు. ఆచార్యాత్ పాద మాదత్తే పాదం శిష్యం స్వమేధయా! పాదం సత్ బ్రహ్మ చారిభ్యః పాదం కాలక్రమేణచదీని అర్థం:- గురువు శిష్యునికి అందించే జ్ఞానం పావుభాగమే, శిష్యుడు స్వంతంగా, స్వతహాగా నేర్చుకునేది మరో పావుభాగం. సమవయస్కుల బృందంతో నేర్చుకునేది మరో పావుభాగం. మిగిలిన పావుభాగం తన అనుభవాలతో, పరిణితితో అవసరాలకు అనుగుణంగా, ఆ అభిరుచి ప్రకారం ప్రేరణతో నేర్చుకోవడం అవుతుంది. అంటే నూతన విషయాలను నేర్చుకోవాలనే తృష్ణతో, తపనతో ఉంటే ఎప్పుడైనా, ఎక్కడైనా నేర్చుకోవచ్చు. అందుకే అభ్యసనం అనేది విశ్వవ్యాప్తమైనది. గతిశీలంగా ఉంటూ నిరంతరంగా కొనసాగుతుంది. పరిస్థితులను, స్థితిగతులను మార్చివేస్తుంది.

**అభ్యసనములో కుటుంబ కారకాలు:**

- కుటుంబమనేది అనియత విద్యాసంస్థ, మొదట కుటుంబం ద్వారానే అనేక విషయాలను నేర్చుకోనే వీలుంది. అందుకే.
- తల్లిదండ్రులు వారి మధ్య సరైన సంబంధాలు ఉంటూ పిల్లల సకల అభివృద్ధి పట్ల శ్రద్ధాసక్తులను ప్రదర్శించాలి.

పిల్లల పెంపకం చక్కని నైతికరీతుల్లో పారదర్శకంగా, మార్గదర్శకంగా కొనసాగాలి.

- పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకోవడానికి వీలు కల్పించాలి.
- కుటుంబంలో నైతిక-వ్యక్తిగత విలువలను కలిగి ఉంటూ వాటిని విధిగా పాటించాలి.
- పిల్లల చదువు పట్ల తల్లిదండ్రుల వైఖరి స్పష్టంగా ఉంటూ - పూర్తి తోడ్పాటులను అందించాలి.
- పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించాలి. అన్ని విషయాలలో తోడ్పడును ఇవ్వాలి.
- కుటుంబంలో గౌరవ మర్యాదలు కాపాడబడుతూ, పరస్పర అవినాభావ, ప్రేమ పూర్వక సంబంధాలను కలిగి ఉండాలి.

**అభ్యసనంలో పాఠశాల కారకాలు :**

- పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలి.
- పాఠశాలలో ప్రతి తరగతి గదిలో అవసరమగు కనీస సామాగ్రి ఉండాలి.
- ప్రత్యక్ష అనుభవాలను పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించాలి. గ్రంథాలయం- ప్రయోగశా- మ్యూజియం వంటి వసతులు కల్పిస్తూ అంతర్గత నైపుణ్యాలను, కౌశలాలను పెంపొందించే నూతన క్రియలు నిరంతరం కొనసాగాలి.
- ఉపాధ్యాయులు- విద్యార్థులు, విద్యార్థులు- విద్యార్థుల మధ్య సరైన నైతిక సహ సంబంధాలు కలిగి ఉండాలి. నైతికతను కలిగి ఉండాలి.
- ఉపాధ్యాయులంతా అంకిత భావంతో, నిజాయితీగా శ్రమించాలి. ఉద్యోగ ధర్మాన్ని కరెక్ట్ గా నిర్వహించాలి.
- విద్యార్థుల్లో అభద్రతా భావాలను ఉంచకుండా- పాఠ్య, సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలను క్రమంగా నిర్వహిస్తూ- వారిలో దాగివున్న అంతర్గత నైపుణ్యాలు, కౌశలాలను వెలికితీస్తూ ఉత్తమ అభ్యాసకునిగా మార్చుతూ ప్రయోజకులుగా చేయాలి.

నేర్చుకోవడం (అభ్యసనం) అనేది జీవితమంతా.... పరిసరాల నుండి, పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి, తోటి వారి నుండి, ప్రకృతి నుండి, ఎంతైనా నేర్చుకోవచ్చని నేర్చుకునే గతిశీలమైనది. చక్కగా ఆయా విషయాలను నేర్చుకుంటే- స్వేచ్ఛ, విషయ పరిజ్ఞానం, కౌశలాలు, నైపుణ్యాలు పెంపొందించబడుతుంటాయి. ఫలితంగా అజ్ఞానం, అనవసరమైన భయాలు, ఆందోళనలు, చెడు విషయాలను అణగదొక్కుతూ, అభివృద్ధి పథంలో పయనించవచ్చు. అందుకే, అభ్యసనం అనేది నిరంతరం గతిశీలమైనదిగా ఉంటూ మార్పులను చేస్తుంది. అందుకే, అభ్యసించాలనే తృష్ణ అత్యంత అవసరమైనది. గమనించాలి.

**డాక్టర్ ప్రభు దయాల్**
**మాజీ ప్రిన్సిపాల్, గిరిజన విద్యాకళాశాల, ఐటిడిఏ భద్రాచలం,**
**మాజీ సెనేట్ మెంబర్ కాకతీయలియూనివర్సిటీ - వరంగల్**
**స్థిర నివాసం- కొత్తగూడెం**



# సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**- ములకలపల్లి మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన**









**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
సమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . మంగళవారం ఆయన ములకలపల్లి మండలంలోని పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రాజుపేట గ్రామంలో చింతకాయల నాగేశ్వరరావు, కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్‌ను కలెక్టర్ పరిశీలించారు. మండల సమైక్య సహాయంతో రుణం పొందిన రైతు, కౌజు పిట్టలతో పాటు నాటు కోళ్లు, మేకల పెంపకం చేపడుతున్నట్టు కలెక్టర్‌కు వివరించారు. రైతు తెలిపిన ప్రకారం, 300 కౌజు పిట్టల పెంపకం చేపట్టామని ఇప్పుడు పంట చేతికి వచ్చిందని దీని ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం పొందుతామని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరంలో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, చేపల పెంపకంతోపాటు అదే ప్రాంగణంలో కౌజు పిట్టలు, నాటు కోళు ,, మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా చేపల పంట చేతికి వచ్చేంతవరకు రైతులు నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ ఆదాయాన్ని రైతులు చేపల పెంపకానికి తీసుకున్న రుణాలకు ఈఎంఐగా చెల్లించడం ద్వారా ఆర్థికభారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే, రైతు పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తదుపరి పూసగూడెం గ్రామంలోని డంపింగ్ షెడ్లో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు చేస్తున్న బయోచార్ (జీవ బొగ్గు) తయారీ ప్రక్రి యను కలెక్టర్ పరిశీలించారు. ఎండిన చెట్ల కొమ్మలు, తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయో చార్ తయారుచేసే విధానాన్ని సమీక్షించారు. కలెక్టర్ మాట్లా డుతూ, ఈ విధంగా తయారైన బయోచార్‌ను గోమూత్రం మరి యు గోవుపేడలో కొన్ని రోజులు నానబెట్టి ఆరబెట్టి పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం మెరుగుపడి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామప ంచాయతీలు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని ఆయన ఆదేశించారు. డంపింగ్ యార్డుల్లో తయారైన కూరగాయ వ్యర్థాల కంపోస్ట్ ఎరువును కూడా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణవాటికను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించి, వారికి అందిస్తున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేసి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు ఉచితంగా అందిస్తున్నారని సిబ్బంది వివరించారు. కేంద్రంలో పెంచిన ఆరు రకాల ఆకుకూరలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆకుకూరలు ఒకేసారి కాకుండా వారానికోసారి మారుస్తూ అందుబాటులో ఉంచాలని సూచించారు. మునగ, వెలగా, చింత, ఉసిరి, కరివేపాకు వంటి మొక్కలను కూడా పెంచాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీల కోసం ప్రత్యేకంగా పోషకవాటికలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సమృద్ధమైన పోషకాహారం అందించవచ్చని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అవినీతిపై విచారణ జరిపించాలి

**- రవాణా శాఖ సిబ్బంది ఆస్తులపై విచారణ చేపట్టాలి**
**- పాత్రదారులపైనే కాకుండా సూత్రధారుల పాత్రపై చర్యలు తీసుకోవాలి**
**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతస్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా శాఖలో బస్సులు,లారీలు,ఫిట్ నెస్ సర్టిఫికెట్,లైసెన్స్ లు కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ లు ఇలా ప్రతి పనికి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని,దీనికోసం ప్రత్యేక ప్రైవేటు వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మరి ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు,ఏజెంట్లు వాసులు చేసి అధికారులకు డబ్బులు ముట్ట చెబుతారని,చెక్ పోస్ట్ ల వద్ద ఇసుక లారీలు,ట్రాక్టర్ లు కాసుల వర్షం కురిపిస్తున్నాయని,ఓవర్ లోడుతో వెళ్ళే వాహనాలకు రేట్ ఫిక్స్ చేసుకొని దందా కొనసాగిస్తున్నారని,నియోజకవర్గంలో నాయకులు చెప్పినట్టు ఇసుక లారీలకు,ట్రాక్టర్ లకు,స్కూల్ బస్సులకు రాయితీలు ఇస్తున్నారనేది బహిరంగ రహస్యమన్నారు. ప్రతి ఏటా స్కూల్ బస్సుల ఫిట్ నెస్ సర్టిఫికెట్ జారీ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని,కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డీలర్లు,ఏజెంట్లు డబ్బులు వాసులు చేసి అధికారులకు ముట్ట చెబుతారని,పిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా చెక్ పోస్ట్ లపై దాడులు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వీరి వెనుక ఉన్న సూత్ర ధారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా శాఖలోని అవినీతి తిమింగలాలు బయటకు రావాలంటే కిందిస్థాయి సిబ్బ ంది నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి ఆస్తులపై,వారి బినామీల ఆస్తులపై విజిలెన్స్ అండ్ ఏన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బన్నీ,వినయ్,మురళి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

**- పటిష్టమైన శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యం: జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్**
**- అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఎస్పీ రోహిత్ రాజు**














**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని హేమచంద్రాపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం ఫ్లాగ్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. తొలుత కలెక్టర్‌ను ఎస్పీ రోహిత్ రాజు ఆహ్వానించగా, పరేడ్ కమాండర్ లాల్‌బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే కలెక్టర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘ విద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనమన్నారు. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో, సేవాభావంతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని చెప్పారు. అమర వీరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 వరకు జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్, ఎస్పీ రోహిత్ రాజుతోపాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్ లో పోలీసు అమర వీరుల దినోత్సవం







**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి మండలం బి.గంగారం లో మంగళవారం నాడు 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ నందు పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ యన్. పెదబాబు పాల్గొని వీధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి అశువులు బాసిన పోలీసు అమర వీరులకు పులమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరము స్మృతి పరేడ్ ద్వారా పోలీసు అమర వీరులకు గౌరవ వందనాన్ని సమర్పించారు. కమాండెంట్ యన్.పెదబాబుమాట్లాడుతూ దేశంలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తూ దేశంకోసం, సమాజంకోసం అమరులైన పోలీస్ వారిని స్మరిస్తూ వారి జ్ఞపికంగా అక్టోబర్-21 నాడు వారికి శ్రద్ధాంజలి ఘటించడం గౌరవ కార్యక్రమము అని వివరించారు. అదేవిధంగా సంఘ విద్రోహులను ఎదుర్కొనేందుకు, వారినుండి సమాజాన్ని కాపాడేందుకు పోలీసులు ఎప్పుడు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్, హెూం గార్డ్స్ పాల్గొని పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.

# ప్రజాసేవే పరమావధి కావాలి

- గ్రూపు- 1 అధికారిణి గోలి హిమ వర్షిణికి సృజన సాహితీ సమైక్య అభినందన



**చర్చ, సత్తుపల్లి:** పట్టణానికి చెందిన గోలి శ్రీనివాసరెడ్డి, ఉషారాణి దంపతుల కుమార్తె అయిన గోలి హిమవర్షిణి గ్రూపు%-%1 లో డీఎస్పీగా ఎంపికైన సందర్భంగా ఆమెను సృజన సాహితీ సమాఖ్య మంగళవారం అభినందించింది. శిక్షణ నిమిత్తం హైదరాబాదు వెళుతున్న హిమ వర్షిణికి నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో చదివి పోలీస్ అధికారిణిగా ఎంపికైన అవకాశాన్ని ప్రజా సేవకు వినియోగించాలని ఆకాంక్షించారు. హిమవర్షిణిని శాలువా, పుష్పగుచ్చాలతో అభినందించి సృజన ప్రచురణ సాహిత్యాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాసరెడ్డి, ఉషారాణి దంపతులతో పాటు సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**చర్చబీ ములకలపల్లి :** సమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . మంగళవారం ఆయన ములకలపల్లి మండలంలోని పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రాజుపేట గ్రామంలో చింతకాయల నాగేశ్వరరావు, కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్‌ను పరిశీలించారు. మండల సమైక్య సహాయంతో రుణం పొందిన రైతు, కౌజు పిట్టలతో పాటు నాటు కోళ్లు మరియు మేకల పెంపకం చేపడుతున్నట్టు కలెక్టర్‌కు వివరించారు. రైతు తెలిపిన ప్రకారం, 300 కౌజు పిట్టల పెంపకం చేపట్టామని ఇప్పుడు పంట చేతికి వచ్చిందని దీని ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం పొందుతామని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరంలో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, చేపల పెంపకంతోపాటు అదే ప్రాంగణంలో కౌజు పిట్టలు, నాటు కోళ్లు, మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా చేపల పంట చేతికి వచ్చేంతవరకు రైతులు నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ ఆదాయాన్ని రైతులు చేపల పెంపకానికి తీసుకున్న రుణాలకు ఈఎంఐగా చెల్లించడం ద్వారా ఆర్థికభారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే, రైతు పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పూసగూడెం గ్రామంలోని డంపింగ్ షెడ్లో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు చేస్తున్న బయోచార్ (జీవ బొగ్గు) తయారీ ప్రక్రియన పరిశీలించారు. ఎండిన చెట్ల



కొమ్మలు, తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారుచేసే విధానాన్ని సమీక్షించారు. గ్రామపంచాయతీలు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణవాటికను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించి,



వారికి అందిస్తున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేసి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు ఉచితంగా అందిస్తున్నారని సిబ్బంది వివరించారు. గర్భిణీల కోసం ప్రత్యేకంగా పోషకవాటికలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సమృద్ధమైన పోషకాహారం అందించవచ్చని. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డ్ హెూల్డర్ మాటూరి మహావిష్ణుమూర్తికి ఘన సన్మానం



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** చెన్నైలో జరిగిన కరాటే మాస్టర్స్ ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్న కరాటే మాస్టర్ మాటూరి మహావిష్ణుమూర్తిని సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. నేచర్ క్యూర్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకృతి వైద్యులు జి. సుగుణరావు, సామాజిక కార్యకర్త తుంపురు శివ, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి గడ్డం రఘున్ బాబు, సీనియర్ జర్నలిస్టు శనగ రామచందర్, ప్రకృతి ప్రేమికుడు కె.ఎన్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. శారీరక దారుఢ్యం, ఆరోగ్యం కోసం యువత కరాటే విద్యను అభ్యసించాలని శనగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# బుగ్గపాడులో సమస్యలు అధికారులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్!








**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామ పంచాయతీ గాంధీనగర్ కాలనీలో బయట కృష్ణ, లక్ష్మి ఆదివాసీ గిరిజన కుటుంబ సోదరుడి నివాసంలో సహచరులు, కాంగ్రెస్ నాయకులు కీసర రాంబాబు, బుగ్గపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం తీసుకుంటున్నారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ మట్టా దయానంద్. శిధిలావస్థలో ఉన్న క్లస్టర్ బిల్డింగ్ ను మండల అధికారులు తాహశీల్దార్, ఎంపీడీఓ మరియు ప్రభుత్వ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. బుగ్గపాడు, గాంధీనగర్ కాలనీ మరియు నేపాల్ కాలనీలో ఇంటి స్లాబుల నుంచి నీరు కురుస్తున్న ఇళ్ల పరిస్థితులను పరిశీలించారు. కనీసం ఇళ్ల స్థలాలు లేని నీరు పేద ప్రజల వివరాలు మరియు వారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది. బుగ్గపాడు అంగన్వాడీ సెంటర్ ను, గాంధీనగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గపాడు పంచాయతీలో ఏళ్ల తరబడి పెండింగ్ లో వున్న పోడు భూమి భూ సమస్యలు పై స్వయంగా రెవిన్యూ అధికారులు మరియు అటవీ శాఖ అధికారుల వివాదం లో ఆయా సర్వే నెంబర్ గల భూములు పై సరైన నివేదిక ప్రభుత్వానికి అందించాలి అని అధికారులను కోరారు. అభివృద్ధిలో వెనకబడ్డ బుగ్గపాడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రామిరెడ్డి సహకారంతో మరియు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో జరుగుతుంది అని తెలియజేసారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఆన్నారు. చిన్నజీయర్ స్వామి జన్మదినం సందర్భంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. గత 2 సంవత్సరాలనుండి ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజు నాడు అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కోనేరు.చిన్ని,తాటిపల్లి. శంకర్ బాబు, కొదుమురి శ్రీనివాస్, కంభంపాటి రమేష్, గునపాటి.ఆనంద్, జీవీ, సంకా. శ్రీనివాసరావు, అయిత ప్రకాశ్, శ్రీనివాస్,ఉమామహేశ్వరరావు, వీరభద్రం,దారా.రమేష్,రోజా,రావి రాంబాబు,హరి సురేష్,శ్రీనివాస్, నాగేశ్వరావు, పరప్రముఖులు పాల్గొన్నారు.


# ప్రమాదకర పనులు కాంట్రాక్ట కార్మికులతో చేయువద్దు: భూక్య రమేష్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
కొత్తగూడెం సింగరేణి సెంట్రల్ స్టోర్‌లో కాంట్రాక్ట్ కార్మికులతో ప్రమాదకరమైన జంగిల్ కటింగ్ పనులు చేయిస్తున్నారని ఆరోపిస్తూ, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ జీఎం కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. సంఘ రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్ మాట్లాడుతూ వర్క్ ఆర్డర్లో లేని ప్రమాదకర పనులు కార్మికులకు అప్పగించడం సరైంది కాదని, ఇటువంటి పనులు యంత్రాలతో చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఒక మహిళా కార్మికురాలిని పాము కాటేయబోతే తోటి కార్మికుల అప్రమత్తతతో తప్పించుకున్న ఘటనను ప్రస్తావిస్తూ, ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సూరం ఐలయ్య, గుగులోత్ సక్రం, వెంకటేష్, స్వాతి, రాధ, ఇరానీ తదితరులు పాల్గొన్నారు. ఏఈ స్పందనఇకపై జంగిల్ కటింగ్ పనులు కార్మికులతో చేయించరాదని, టెండర్ ద్వారా యంత్రాలతో చేపడతామని, సివిల్ ఎస్ఈకి నివేదించి చర్యలు తీసుకుంటామని ఏఈ హామీ ఇచ్చారు.

# ఆయనకు చదువుంది బుద్ధి, జ్ఞానం లేదు: జేసీ ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి, అక్టోబర్ 21: తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై స్థానిక మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ అనుసరిస్తున్న వైఖరిపై జేసీ ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. ఆయన ఎప్పుడూ పోలీస్ డ్రెస్‌లో కనిపించలేదంటూ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ఏఎస్పీకి చదువు మాత్రమే ఉందని.. బుద్ధి, జ్ఞానం, తెలివి సైతం లేవన్నారు. ఈ ఉద్యోగానికి రోహిత్ కుమార్ చౌదరి అనర్హుడని స్పష్టం చేశారు. ఏఎస్పీ కార్యాలయం ముందు తాను నిరసన చేస్తే.. రోహిత్ బయటకు రాకుండా ఇంట్లోనే దాక్కున్నాడంటూ ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో ఎక్కడైనా ఘర్షణలు జరిగి రాళ్లు రువ్వుకుంటే ఈ ఏఎస్పీ భయపడి పారిపోతున్నారని విమర్శించారు. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తాడిపత్రికి వచ్చాక కూడా క్రైమ్ రేట్ తగ్గ లేదన్నారు. అయితే టీడీపీ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ తగ్గిందని చెప్పారు. ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వాడిని తాడిపత్రికి తీసుకొచ్చారంటూ ఏఎస్పీ వ్యవహారశైలిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ వాళ్లకి బుద్ధి, జ్ఞానం లేదని మండిపడ్డారు. త్వరలో పది వేల మంది ప్రజలతో సంతకాల సేకరణ చేసి.. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిని మళ్లీ ఉత్తరప్రదేశ్‌కే పంపిస్తామని స్పష్టం చేశారు. కింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబులు, ఎస్సై, సీఐలను చూసి నేర్చుకోవాలంటూ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్లలో ఐఏఎస్, ఐపీఎస్‌ల వల్ల పోలీస్ వ్యవస్థ భ్రష్టు పట్టిందంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# భీమవరం డీఎస్పీపై పవన్ సీరియస్



**అమరావతి, అక్టోబర్ 21:** భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు. అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

# కోనసీమ పేలుడు ఘటన మృతుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం




**అమరావతి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయిన హోం మంత్రి అనిత, అధికారులు సురేష్, ఆకే రవికృష్ణ బాణసంచా పేలుడు ఘటనకు సంబంధించిన నివేదికను సీఎంకు అందించారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటీరియల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని, హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఏ మాత్రం నిబంధనలు పాటించలేదని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లైసెన్సు ఇచ్చే ముందు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఎక్స్ ప్లోజివ్ మెటీరియల్ పై నియంత్రణ కోసం ఇక నుంచి ఆన్ లైన్ ద్వారానే కొనుగోళు జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి బాణసంచా కోసం ఉపయోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీపై పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం లేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని సీఎం పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశారు. బాణసంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండాలన్నారు. అలాగే, పనిచేసే వారికి వ్యక్తిగత బీమా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# వైసీపీ నేత భూమనకు పోలీసుల నోటీసులు



**తిరుపతి, అక్టోబర్ 21:** వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరు కావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఏపీకి గూగుల్ తమిళనాడులో రచ్చపై స్పందించిన మంత్రి లోకేష్



**అమరావతి, అక్టోబర్ 21:** గూగుల్ కంపెని ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్ కంపెనీ 15 బిలి యన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. కొద్దిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్‌ను అద్భుతమైన నగరం అంటూ ప్రశంసలు కురిపించారు. అయితే, ఏపీలో గూగుల్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయ టంపై తమిళనాడులో రచ్చ మొదలైంది. అధికార డీఎంకే, ప్రతి పక్ష ఏఐఏడీఎంకేల మధ్య రచ్చ జరుగుతోంది. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. సుం దర్ పిచాయ్ తమిళ వ్యక్తి అయినప్పటికీ గూగుల్ పెట్టుబడులను ఏపీలో పెడుతున్నాడని, స్టాలిన్ సర్కార్ పెట్టుబడులు తేలేకపో యిందని ఏఐఏడీఎమ్‌కే విమర్శలు చేస్తోంది. తమిళనాడులో జరుగుతున్న ఈ రచ్చపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు. ఆ వీడియోలో ఏఐఏడీఎంకే నాయకుడు మాట్లాడుతూ.. 'గూగుల్ కంపెనీ ఆంధ్రాలో పెట్టుబడులు పెడుతోంది. ఆ గూగుల్ కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మన మధురైకి చెందిన వాడు. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్ గా మారిందని అన్నారు. వ్యక్తిగత హననానికి కొందరు పాల్పడుతున్నారని చెప్పారు. తాను ఎంతో మందిని చూస్తున్నానని.. ఇబ్బందులతోవారు కుమి లిపోతున్నారని అన్నారు. రాష్ట్ర పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్న సీఎం.. నేరస్తులు, సంఘవిద్రోహక శక్తుల పట్ల పోలీ సులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అస్సలు రాజీ పడవద్దని సూచించారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు అండగా ఉండాలని. పోలీ సులకు డీఏతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6100 మంది కాని స్టేబుల్ లను నియమించామన్నారు. శాఖా పరమైన అన్ని పనులు చేస్తామని చెప్పారు. 2047 నాటి కి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు అన్ని రకాల భద్రత ఉంటేనే సాధ్యమని చెప్పారు. పోలీసుల త్యాగాలు, బలిదానాల స్ఫూర్తితో తమ ప్రభుత్వం ముందుకు సాగు తుందన్నారు. ప్రభుత్వం గూగుల్‌కు అవకాశం ఇచ్చి ఉంటే మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చేవి' అని అన్నారు. దీనిపై అధికార పార్టీ నాయకుడు స్పందిస్తూ..'జయ లలిత నిర్లక్ష్యం కారణంగానే చాలా కంపెనీలు ఆంధ్రాకు వెళ్లిపోయాయి' అని అన్నారు. డీఎంకే, ఏఐఏడీఎంకే నాయకుల కామెంట్లపై నారా లోకేష్ స్పందిస్తూ.. 'సుందర్ పిచాయ్ ఏపీని కాదు.. భారత్‌ను పెట్టుబడుల కేంద్రంగా ఎంచుకున్నారు' అని స్పష్టం చేశారు.

# ఏం జరిగినా పవన్‌కు అంటగట్టే ప్రయత్నం



**గుంటూరు, అక్టోబర్ 21:** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలో తిరుమలశెట్టి లక్ష్మయ్యనాయుడు హత్య ఘటనను ఎవరైనా ఖండించాల్సిందే అని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆ ఘటనకు బాధ్యులైన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏం జరిగినా దానిని జనసేన పార్టీకి, అధినేత పవన్ కళ్యాణ్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే పార్టీ జనసేన అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ది కోసం కులాలకు అంటగట్టడం సరైన విధానం కాదన్నారు. పవన్ కళ్యాణ్ స్పందించిన ఎన్నో ఘటనల్లో బాధితులకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. చనిపోయిన వ్యక్తి గురించి తాము మాట్లాడటం లేదన్నారు. చంపిన వ్యక్తిని నిలువునా ఉరితీయాలనే నినాదంతో అక్కడికి వెళదామని.. వైసీపీ నాయకులు వస్తారా అని సవాల్ విసిరారు. పలకరింపులను కూడా వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని గాదె వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ జోలికి వస్తే: ఎమ్మెల్యే బలరామకృష్ణకందుకూరులో జరిగిన హత్యను వైసీపీ రాజకీయం చేసి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతోందని జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మండిపడ్డారు. హత్యను పవన్ కళ్యాణ్‌కు, జనసేనకు ఆపాదించటం సిగ్గుచేటన్నారు. కుటుంబంలో ఆర్థికపరమైన లావాదేవీల వల్ల హత్య జరిగినట్టు కుటుంబ సభ్యులే చెబుతున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో నేతలు ఎవరినైనా పరామర్శించారా అని ప్రశ్నించారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి ప్రజలను పరామర్శించటానికి ఎప్పుడైనా బయటకు వచ్చారా అని నిలదీశారు. కాపు కార్పోరేషన్ చైర్మన్‌గా పనిచేసిన జక్కంపూడి రాజా, జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబులు కాపులను ఏమైనా ఉద్ధరించారా అంటూ ఫైర్ అయ్యారు. కాపు వీరమహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కంపూడి రాజా ఆత్మ విమర్శలు చేసుకోవాలన్నారు. దళిత డ్రైవర్‌ను హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జక్కంపూడి కుటుంబం భుజాలపై మోశారని మండిపడ్డారు. దళితుడ్ని హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుపై ఆ పార్టీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ జోలికి వస్తే జనసేన నేతలు, వీరమహిళలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాపు, కమ్మ సామాజిక వర్గాల మధ్య ఎక్కడా విబేధాలు లేవని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు.

# ఆ భూతం లేకపోవడంతో రెట్టింపు ఉత్సహంతో దీపావళి వేడుకలు



**అమరావతి, అక్టోబర్ 21:** రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన భూతం లేనందుకు నిన్న రాష్ట్ర ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో దీపావళి జరుపుకున్నారని గురజాల ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మారీష కుట్రలు ఎన్ని పన్నినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఇక ఆగదనే నమ్మకం నిన్న ప్రజల్లో కనిపించిందన్నారు. తమ పార్టీకి, తమకు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనే ఆందోళన వైసీపీ నేతల మాటల్లో కనిపిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు అడ్డంగా నరికారు కాబట్టే 151నుంచి 11కు వచ్చారని గ్రహించాలని హితవుపలికారు. ఇంకా రఫా రపా అంటూ విర్రవీగితే వచ్చేసారి ఆ 11 కూడా మిగలవని హెచ్చరించారు. రాక్షసుల్లా ప్రవర్తించే వైసీపీ... రాజకీయ పార్టీని కాకుండా, ఓ దొంగల ముఠాని నడుపుతోందని విమర్శించారు. జగన్ కుట్రలను, వైసీపీని ప్రజలు 53 గ్రేడ్ సిమెంట్‌తో పాతరేసి మళ్లీ పైకి లేవకుండా చేశారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, జగన్ డీఎన్ఏలోనే విధ్వంసం అనే విషం ఉందన్నారు. ఏ శాస్త్రవేత్త, వైద్యుడు కూడా మందు కనిపెట్టని ఈ విషం వైద్యానికో, ఆపరేషన్‌లతోనో నయమయ్యేది కాదని. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజలే వైద్యులు, శాస్త్రవేత్తలుగా మారి వైసీపీ అనే విషం మళ్లీ రాష్ట్రానికి రాకుండా చూడాలని కోరారు. గూగుల్ డేటా సెంటర్ వల్ల వైసీపీ నేతల బిడ్డలు కూడా బాగుపడతారని తెలిసి కూడా విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల మద్యం కుంభకోణం అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే లేని నకిలీ మద్యాన్ని సృష్టించేందుకు కుట్రపన్నారని ఫైర్ అయ్యారు. అధికారం కోసం, ధనదాహం కోసం తల్లి, చెల్లితో పాటు ఎవరి మధ్య అయినా చిచ్చు పెట్టేందుకు జగన్ వెనుకాడరని విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌పైనా, అమరావతి పైనా విషం చిమ్మటం ఇకనైనా మానుకోకుంటే వైసీపీకి మళ్లీ చావుదెబ్బ తప్పదని యరపతినేని శ్రీనివాస్ వార్నింగ్ ఇచ్చారు.

# త్వరలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్



**శ్రీకాకుళం, అక్టోబర్ 21:** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చాలా సమస్యలు ఉన్నాయని. అయినా ఉద్యోగులకు అండగా ఉంటున్నామన్నారు. అందరు ఉద్యోగులకు డీఏ ఇచ్చామని తెలిపారు. పోలీస్ రిక్రూటమెంట్ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత ఐదు సంవత్సరాల పాలనలో రిక్రూట్‌మెంట్ చేయలేదన్నారు. 6 వేల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం రిక్రూట్ చేసిందని.. త్వరలో పోస్టింగ్ ఇస్తామని వెల్లడించారు. అందరం కలిసి శాంతి భద్రతలను కాపాడుదామని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌లు, క్వార్టర్లు సరిగాలేవని.. పోలీస్ స్టేషన్‌ల అభివృద్ధిపై దృష్టిపెడతామని స్పష్టం చేశారు. పోలీసులు, వారి కుటుంబాలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అమరవీరుల త్యాగాలు మరువలేమని.. వారికి నివాళులు అర్పిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మరోవైపు ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ డీఐజీ అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్ పాల్గొన్నారు. పోలీస్ స్థూపం వద్ద పోలీస్ అమరవీరులకు పోలీస్ అధికారులు నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమన్నారు. దేశంలో 191 మంది పోలీసులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని వెల్లడించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సంవత్సరం ఐదుగురు పోలీసులు అమరులయ్యారని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ వెల్లడించారు.

# పట్టణాల్లో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం కీలక నిర్ణయం




**అమరావతి, అక్టోబర్ 21:** రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పట్టణాలలో తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం మరో పెద్ద అడుగు వేసింది. అమృత్ 2.0 పథకం కింద 281 పనులకు రూ.10,319. 93 కోట్ల నిధులు కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏపీయూఎఫ్ఐడీసీ , పబ్లిక్ హెల్త్, గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్‌లకు ఈ పనుల నిర్మాణంతోపాటు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జారీ చేసి ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అయితే మొత్తం ప్రాజెక్టు ఖర్చులో కేంద్రం రూ. 2,470 కోట్లు.. రాష్ట్ర ప్రభుత్వం రూ.2,490 కోట్లు విడుదల చేయనున్నాయి. ఇక ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ. 925 కోట్లు విడుదల చేయనుంది. పట్టణాల వాటా రూ. 590 కోట్లుగా నిర్ధారించింది. అంతా కలిపి ప్రాజెక్టు క్యాపెక్స్ రూ.6,477 కోట్లుగా.. దీనికి 10 ఏళ్ల నిర్వహణ ఖర్చు రూ.1, 499 కోట్లుగా నిర్ణయించింది. ఇక వడ్డీ ఖర్చు కింద రూ.2, 344 కోట్లు భారం పడనుంది. ఈ మొ త్తం ప్రాజెక్టు విలువ రూ.10,319.93 కోట్లు. మరోవైపు ఈ పనులు తీసుకునే సంస్థలు.. ఒప్పందం సమయంలో కొంత మొ త్తం సెక్యూరిటీగా చెల్లించాలనే నిబంధనను విధించింది. ఈ పనులు సాగుతున్న సమయంలో ఈ నిధులు కట్ చేయకుండా మాఫీ చేసేందుకు అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం, పట్ట ణాల వాటా కోసం అవసరమైన నిధులను సేకరించేందుకు కి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇది రాష్ట్ర పట్టణాభివృద్ధి చరిత్రలో అతి పెద్ద పెట్టుబడి ప్రాజెక్ట్‌గా రికార్డుల్లో నమోదు కానుంది.

## 2036 వరకు మమతానే సీఎం- జ్యోతి బసు రికార్డ్ బ్రేక్

**బంగాల్:** ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ 2036వరకు కొనసాగుతారని తృణముల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన జ్యోతి బసు రికార్డును ఆమె బ్రేక్ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె ఆశీర్వాదాలతో మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)ఎంపీ అభిషేక్ బెనర్జీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఈ విషయాన్ని తెలిపారు.సోమవారం మమతా బెనర్జీ నివాసంలో కాళిమాత పూజకు హాజరైన తృణముల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కునాల్ ఘోష్ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. "నాటకం ఆడే ప్రతిపక్ష సభ్యులకు, అసూయ పడే అపవాదులకు, ఒక మంచి పౌరురాలిగా, ముఖ్యమంత్రి పదవి రికార్డును మమతా బెనర్జీ బద్దలు కొడతారు. ఆమె 2036 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఆ తర్వాత టీఎంసీ ఎంపీ, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ 2036లో ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తారు. ఆయన చేపట్టే ముఖ్యమంత్రి పదవి ఆమె ఆశీస్సులతోనే ప్రారంభమవుతుంది" అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, 2029లో మమతా బెనర్జీ ఒకవేళ ప్రధానమంత్రి అయితే అది వేరే విషయమని ఆయన రాసుకొచ్చారు.కాగా, బంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు 1977 జూన్ 21 నుంచి 2000 నవంబర్ 5 వరకు అంటే దాదాపు 23 సంవత్సరాలకు పైగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా



పనిచేశారు. ఆ తర్వాత ఒడిశాకు చెందిన నవీన్ పట్నాయక్, సిక్కింకు చెందిన చామ్లింగ్ 23 సంవత్సరాల 137 రోజులు ముఖ్యమంత్రులుగా రికార్డును అధిగమించారు.ఇదిలా ఉండగా ఘోష్? చేసిన పోస్ట్ ప్రతిపక్షాల్లో తీవ్ర దుమారం రేపింది. "తృణమూల్ ఇకపై రాజకీయాల్లో ఉండదు. ప్రజల మద్దతు కోల్పోయిన వారు ఇప్పుడు ఫేస్‌బుక్‌లో విజయం గురించి కలలు కంటున్నారు" అని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు. మరోవైపు సీపీఐ(ఎం) కూడా దీనిపై స్పందించింది. "ఇది తృణమూల్ ఆత్మసంతృప్తికి నిదర్శనం. ప్రజాస్వామ్య రాజకీ యాల్లో ముఖ్యమంత్రి పదవి కాలాన్ని ఎవరూ నిర్ణయించలేరు" అని సీపీఐ(ఎం) వ్యాఖ్యానించింది.బంగాల్ ప్రజలకు మమతా దీపావళి శుభాకాంక్షలుమరోవైపు బంగాల్ ముఖ్యమంత్రి మమ తా బెనర్జీ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దీపావళి పండగ ప్రజల్లో ఐక్యత, సామరస్యాన్ని ప్రేరేపి ంచాలని కోరారు. దీపాల వెలుగు, పండుగ స్ఫూర్తి అందరికీ ఆనందం, శాంతి శ్రేయస్సును తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు మమతా సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.సోమవారం మమతా బెనర్జీ తన నివాసంలో కాళీ పూజ నిర్వహించారు. ప్రతి ఏడాదిలానే, ఈసారీ ఆమె ఇంట్లో శ్యామా ఆరాధన కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాళీఘాట్‌లోని మమత నివాసంలో చాలా సంవత్సరాలుగా కాళీ పూజను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ పూజకు ప్రతి సంవత్సరం మాదిరిగానే అనేక మంది తృణమూల్ కాంగ్రెస్ అగ్ర నాయకులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి నివాసంలో జరిగే కాళీమాత పూజకు హాజరవుతారు. వీరితో పాటు మరికొంతమంది ప్రత్యేక అతిథులు కూడా వస్తారు.

## 12 సీట్లలో విపక్ష కూటమి మిత్రపక్షాల మధ్య పోటీ

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల ప్రక్రియ సోమవారంనాడు ముగిసింది. దీంతో ఇటు అధికార ఎన్డీయే, విపక్ష మహాకూటమి ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేశాయి. అయితే విపక్ష మహాకూటమి ఓట్ల షేరింగ్ విషయంలో ఏకాభిప్రాయానికి రావడంలో విఫలమైంది. పలు నియోజక వర్గాల్లో కూటమి మిత్ర పక్షాలు ముఖాముఖీ తలబడుతున్నాయి. 12 నియోజకవర్గాల్లో రాష్ట్రీయ జనతాదళ్ , కాంగ్రెస్, వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ, సీపీఐపోటాపోటీగా అభ్యర్థులను నిలబెట్టాయి. అయితే ఈ అనిశ్చితి అక్టోబర్ 23వ తేదీ నాటికి తొలగిపోయే అవకాశాలున్నాయి. రెండో విడత పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ గడువు అదే తేదీతో ముగియనుంది పొత్తు పొత్తే.. పోటీ పోటీయేమహాఘట్‌బంధన్ భాగస్వాములు ఒకరితో మరొకరు తలబడుతున్న 12 నియోజక వర్గాల్లో బచ్‌వాడా (సీపీఐ-కాంగ్రెస్), నర్కటియాగంజ్ (ఆర్జేడీ-కాంగ్రెస్), బాబుబర్హి (వీఐపీ-ఆర్జేడీ), వైశాలి (కాంగ్రెస్-ఆర్జేడీ), రాజా పాకర్ (కాంగ్రెస్-సీపీఐ), కహల్‌గావ్ (ఆర్జేడీ-కాంగ్రెస్), బిహార్



షరీఫ్ (కాంగ్రెస్-సీపీఐ), సికంద్రా (కాంగ్రెస్-ఆర్జేడీ), చైన్‌పూర్ (వీఐపీ-ఆర్జేడీ), సుల్తాన్‌గంజ్ (లలన్ కుమార్), కరగ్‌హర్ (కాంగ్రెస్-సీపీఐ), వార్సాలిగంజ్ (ఆర్జేడీ-కాంగ్రెస్) ఉన్నాయి. సీట్ల పంపకాల డీల్ ఎందుకు కుదరలేదంటే.కాంగ్రెస్ పార్టీ 70 సీట్లు డిమాండ్ చేస్తుండగా 52 నుంచి 55 సీట్లు ఇస్తామంటూ ఆర్జేడీ ప్రతిపాదించింది. దీంతో ఇరు భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయలోపం తలెత్తింది. ఇదేవిధంగా వామపక్ష పార్టీలు 40 సీట్లు అడుగుతున్నాయి. 2020లో తమ పనితీరును ప్రస్తావిస్తోంది. ఆ ఎన్నికల్లో సీపీఐ (ఎంఎల్) 12 సీట్లు, సీపీఐ, సీపీఎం రెండేసి సీట్లు చొప్పున గెలుచుకున్నాయి. ముఖేష్ సహానీ వీఐపీ సైతం 40 సీట్లు అడిగినప్పటికీ 15 సీట్లే కేటాయించారు. కూట మి గెలిస్తే వీఐపీకి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తామనే ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. కాగా, మహాకూటమి పార్టీల మధ్య ఓట్లు చీలడం అధికార ఎన్డీయేకు కలిసివచ్చే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు.

## బీజేపీ మహిళా అభ్యర్థి మెడలో నితీష్ దండ


**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌బీజేపీకి చెందిన మహిళా అభ్యర్థి మెడలో పూలదండ వేసిన వీడియో ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. నితీష్ మానసిక స్థితిపై తరచు విమర్శలు గుప్పించే ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ వెంటనే ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఆయనపై సెటైర్లు గుప్పించారు. 'వాట్ ఏ క్రేజీ గై హి ఈజ్, బ్రో!!' అని కామెంట్ చేస్తూ ఆ వీడియాను షేర్ చేశారు.వివరాల్లోకి వెళ్తే.. మంగళవారంనాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార ర్యాలీలో వేదికపై నితీష్ కుమార్‌తో పాటు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా, బీజేపీ అభ్యర్థి రామా నిషాద్ తదితరులు పాల్గొన్నారు. సంజయ్ ఝా ఒక పూలదండను నితీష్‌కు ఇచ్చి ఆయన చేతుల మీదుగా రామా నిషాద్‌కు ఇవ్వమన్నారు. నితీష్ ఆ దండను ఆమె మెడలో వేసే ప్రయత్నం చేయడంతో ఝా అడ్డుకున్నారు. నితీష్ వెంటనే ఆ దండను ఆమె చేతి వరకూ తీసుకువచ్చి చటుక్కున ఆమె మెడలో వేశారు. సంజయ్ ఝాను ఉద్దేశించి 'గజబ్ ఆద్మీ హై' అంటూనే.. నేనెందుకు ఆమె చేతికి దండ ఇవ్వాలి? అని నవ్వుతూ ప్రశ్నించారు. దీంతో రామా నిషాద్‌తో పాటు అక్కడున్న



వారంతా హాయిగా నవ్వుకోవడం కనిపించింది.ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో నితీష్ కుమార్‌పై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ వీడియోను తేజస్వి షేర్ చేస్తూ.. 'వాట్ ఏ క్రేజీ గై హి ఈజ్, బ్రదర్.. ముఖ్యమంత్రి గారూ.. మీ ఆరోగ్యం బాగుంటే రాసిచ్చిన స్పీచ్ ఎందుకు చదువుతున్నారు?' అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఈ వీడియోను షేర్ చేసింది. ఒక వ్యక్తి ఆరోగ్యం గురించి కామెంట్ చేయడం సరికాదంటూనే.. నిజంగానే నితీష్ కుమార్ ఆరోగ్యం బాగోలేదా? అంటూ ట్వీట్ చేసింది.నితీష్ ఆరోగ్యంపై తేజస్వి కామెంట్ చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రధాని మోదీ కార్యక్రమంలో నితీష్ కుమార్ తన నివాసం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. టీవీ స్క్రీన్‌లో మోదీ వైపు చూస్తూ తన రెండు చేతులను జోడిస్తూ నితీష్ ఉండిపోయారు. ఆ వీడియోను తేజస్వి షేర్ చేస్తూ.. నితీష్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నడపలేకపోతున్నారన్నది చాలా స్పష్టంగా కనిపిస్తోందంటూ విమర్శించారు. నితీష్ మానసిక పరిస్థితికి ఆయన సన్నిహితులే కారణమా అని ఆ పోస్టులో ప్రశ్నించారు. నితీష్ ఆహారంలో వారు ఏదో కలుపుతున్నట్టున్నారని వ్యాఖ్యానించారు.

## వామ్మో ప్రమాదకర స్థాయికి ఢిల్లీలో వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21:** దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం కమ్మేసింది. ఢిల్లీ గాలిలో వాయు కాలుష్యం మరింత పెరిగింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజధానిలో ప్రజలు టపాకాయలతో హోరెత్తించారు. దీపావళి పండుగను ఢిల్లీ వాసులు ఘనంగా జరుపుకున్నారు. అయితే పండల సెలబ్రేషన్స్ అనంతరం ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో సెంటర్ కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ 2 ను అమలు చేస్తోంది. ఢిల్లీలో పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం అధికంగా నమోదైంది. ఈరోజు (మంగళవారం) ఉదయం 7 గంటలకు ఢిల్లీలో వాయి నాణ్యత 471 పాయింట్లుగా నమోదు అయ్యింది. దీనిని వెరీ పూర్ కేటగిరీకి గాలి నాణ్యత సూచీ చేరింది. ఇది చాలా ప్రమాదకరమని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిపుణులు చెబుతున్నారు.ఈ సారి కాలుష్యాన్ని తగ్గించేందుకు సుప్రీం కోర్టు గ్రీన్ క్రాకర్స్‌కు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు కనిపించలేదు. పైగా గత ఏడాది దీపావళి



మరుసటి రోజు ఉదయం నమోదు అయిన 296 ఐక్యూ ఐతో పోలిస్తే ఈసారి కాలుష్యం మరింత తీవ్రంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. నిన్న సాయంత్రం 4 గంటలకే ఢిల్లీ ఏక్యూ ఐ 400గా వెరీ పూర్ కేటగిరీలో నమోదు అయినట్ల సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోరకాస్టింగ్ అండ్ రీసర్చ్ వెల్లడిం చింది. ఇక టపాసుల మోతతో రాత్రికి రాత్రే గాలి నాణ్యత మరింత క్షీణించింది. ఇలాంటి కలుషితమైన గాలిని ఎక్కువ సేపు పీల్చడం వల్ల తీవ్రమైన శ్వాసకోస వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని సీపీసీబీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.పలు ప్రాంతాల్లో నమోదైన వాయు కాలుష్య వివరాలు.మేజర్ ధ్యాన్చంద్ నేషనల్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 371 పాయింట్లుగా నమోదు.సోనియా విహార్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 371 పాయింట్లుగా నమోదు.ఆర్కే పురంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 368 పాయింట్లుగా నమోదు.చాందిని చౌక్‌లో 360 పాయింట్లుగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదు.

## హంగరీలో జరగాల్సిన ట్రంప్-పుతిన్‌ల సమావేశం వాయిదా

**అమెరికా:** అమెరికా అధ్యక్షుడుడొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌మరోసారి భేటీకి సిద్ధమవుతున్నారు. హంగరీలోని బుడా పెస్ట్‌ను ఈ భేటీకి వేదికగా నిర్ణయించారు. అయితే ఈ సమా వేశం వాయిదా పడనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.ఇరుదేశాల అధ్యక్షుల సమావేశానికి ముందు అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లావ్రోవ్‌ల మధ్య సమావేశం జరగాల్సి ఉంది. అయితే ఇది నిరవధికంగా వాయిదా పడిందని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. అధ్యక్షుల సమావేశానికి సంబందించి ఏర్పాట్లలో భాగంగా నిర్మాణాత్మక చర్చలు జరిపేందుకుగాను వీరు భేటీ కావాల్సి ఉందని రష్యా తెలిపింది.ఈ సమావేశం నిలిచిపోవడానికి గల కారణాలు స్పష్టంగా తెలియలేదు. ఈ క్రమంలోనే రూబియో, లావ్రోవ్‌లు సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. యుద్ధానికి శాశ్వత పరిష్కారం ఇచ్చేందుకు.. రష్యా, అమెరికాల మధ్య సహకారానికి సంబంధించి ఈ భేటీ ప్రాముఖ్యతను రూబియో చెప్పినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.అయితే ఉక్రెయిన్ వివాదం శాంతియుతంగా పరిష్క



రించే విషయంపై వీరి మధ్య బేధాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో ట్రంప్-పుతిన్‌ల వచ్చేవారం భేటీకి సంబంధించి సిఫార్సు చేసేందుకు రూబియో అయిష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మంత్రులు ఈ వారంలో మళ్లీ మాట్లాడుకునే అవకాశం ఉందన్నారు.ఈ ఫోన్ కాల్‌పై క్రెమ్లిన్ స్పందించింది. ట్రంప్, పుతిన్‌ల భేటీకి సంబంధించి ఇరుదేశాల మంత్రుల మధ్య నిర్మాణాత్మకమైన చర్చలు జరిగాయని పేర్కొంది. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే అంశంపై ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి ఫలించడం లేదు. ఇప్పటికే ఇరుదేశాధినేతలతో ట్రంప్ మాట్లాడినప్పటికీ ఏ ప్రయోజనం లేకుండా పోయింది.ఈ క్రమంలోనే ఇటీవల పుతిన్‌తో ట్రంప్ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. ఆ సమయంలోనే హంగరీలో మరోసారి భేటీ అవ్వాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. ఈ సంభాషణ జరిగిన మరుసటి రోజే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ వైట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. జెలెన్‌స్కీతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు.

## పోలీసు వీరులారా మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు

**ఢిల్లీ అక్టోబర్ 21:** ఢిల్లీ లోని జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీస్ అమర వీరుల సేవలను స్మరి స్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ మేరకు బండి సంజయ్ అధికారికంగా వేదికగా ప్రకటన విడుదల చేశారు. 'పోలీసు వీరులారా. మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. ప్రజాస్వా మ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనే. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు కాలగ ర్భంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం. బ్యాలెట్ ను నమ్ముకున్న వాళ్లను ప్రజాస్వా మ్య వాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం. బుల్లెట్ ద్వారా సాధించింది. ఏమీ లేదు, ప్రపంచ వ్యాప్తంగా బ్యాలెట్ కు, బుల్లెట్ కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమే. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతిరేకిస్తోంది. ప్రధాని నరేం ద్ర మోదీ హొంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుంది. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జన జీవ న స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. రాబోయే మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యం' అని పేర్కొన్నారు.



## విభేదాల వేళ సీఎం, డిప్యూటీ సీఎంను కలిసిన కిరణ్ మజుందార్



**బెంగళూరు:** మెట్రోపాలిటన్ సిటీ బెంగళూరులో రోడ్ల దుస్థితిపై ఇటీవల కాలంలో కర్ణాటకలో రాజకీయ దుమారం రేగింది. బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం కూడా చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకేను కిరణ్ మజుందార్ మంగళవారం ఉదయం వారి నివాసాలకు వెళ్లి కలుసుకున్నారు. తమ మేనల్లుడి వివాహానికి హాజరు కావాల్సిందిగా ఉభయులనూ ఆహ్వానించినట్టు తెలిసింది.కాగా, తమ మధ్య సమావేశంపై డీకే సామాజిక మాధ్యమం ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై తాము చర్చించినట్టు ఆయన తెలిపారు.మాటల యుద్ధంకొద్ది రోజులుగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై కిరణ్ మజుందార్, డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం సాగుతూ వచ్చింది. బెంగళూరు రోడ్లు, చెత్తతో తాను ఇబ్బందులు పడినట్టు ఒక విదేశీ విజిటర్ చేసిన వ్యాఖ్యలపై మజుందార్ స్పందించడం చర్చనీయాంశమైంది. సవాళ్లను ఎదుర్కొనేందుకు తాము సిద్ధమేనని, అయితే కొందరు వ్యక్తిగత ఎజెండాతో మాట్లాడుతున్నారని డీకే విమర్శలు గుప్పించారు. బీజేపీ హయాంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. అయితే బీజేపీ హయాంలో కూడా తాము ఇదే ప్రశ్న వేసినట్టు మజుందార్ ఆ తర్వాత వివరణ ఇచ్చారు.


## విపక్ష అభ్యర్థులను బెదిరిస్తున్న ఎన్డీయే ప్రశాంత్ కిషోర్ సంచలన ఆరోపణ

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలుదగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల మధ్య ఆరోపణల పర్వం ఊపందుకుంటోంది. ఎన్నికల రేసులో ఉన్న విపక్ష అభ్యర్థులను నామినేషన్లు ఉపసంహరించుకోవాలంటూ అధికార ఎన్డీయే బెదిరిస్తోందని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ సంచలన ఆరోపణ చేశారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఎన్డీయే ఈ చర్యలకు పాల్పడుతోందని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.బీజేపీ నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగానే జన్ సురాజ్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరిం చుకున్నారని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'కొద్ది సంవత్సరాలుగా ఎన్నికల్లో ఎవరు గెలిచినా ప్రభుత్వం ఏర్పాటు చేసేది తామేననే రెప్యుటేషన్‌ను బీజేపీ తెచ్చుకుంది. ఇప్పుడు బీహార్‌లో కొత్త ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారం మొదలు కావడంతో బీజేపీ బెదిరింపులకు దిగుతోంది. మాకు ఓటేయండి.. లేదంటే లాలూ జంగిల్ రాజ్ మళ్లీ వస్తోంది.. అని చెబుతోంది. గత నాలుగైదు రోజులుగా ముగ్గురు జన్ సురాజ్ అభ్యర్థులను బలవంతంగా నామినేషన్ ఉపసంహరించుకునేలా చేసింది' అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు.అభ్యర్థులకు భద్రత కల్పించండిప్రజాస్వామ్యం హత్యకు గురవుతోందని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అభ్యర్థులకు భద్రత కల్పించాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. నామినేషన్లు వేసిన వారిని బెదిరించి వాటిని ఉపసంహరించుకునేలా చేయడం ద్వారా పోటీ లేకుండా గెలవాలనే సూరత్ మోడల్‌ను బీజేపీ ఇక్కడ కూడా అమలు చేయాలనుకుంటోందని ఆయన ఆరోపించారు. కాగా, జన్‌సురాజ్ పార్టీ రాష్ట్రంలోని 243 నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టింది. తాజాగా ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకోవడంతో 240 సీట్లకు ఇప్పుడు పరిమితమైంది.



## శబరిమల బంగారం కేసు వెనుక భారీ కుట్ర: హైకోర్టు

**శబరిమల:**అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసం కేసులో ఏదైనా కుట్ర జరిగిందా అనే దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో వేగవంతమైన, కచ్చితమైన దర్యాప్తు జరగాలని సిట్?ను జస్టిస్ రాజా విజయరాఘవన్ వి, జస్టిస్ కేవీ జయకుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది.మంగళవారం ఈ కేసును సంబ ంధించిన సిట్? తన తాత్కాలిక నివేదికను సీల్డ్ కవర్?లో కోర్టుకు సమర్పించింది. మరోవైపు దర్యాప్తు గోప్యతను కాపాడేందుకు హైకోర్టు సుమోటోగా కొత్త పిటిషన్‌ను నమోదు చేయాలని నిర్ణయించింది. దీనిలో ప్రస్తుత పిటిషన్‌లోని ఉన్నికృష్ణన్ పొట్టి, స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ మినహాయించాలని, బదులుగా ప్రభుత్వాన్ని, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, పోలీసులను చేర్చాలని ధర్మాసనం స్పష్టం చేసింది. బంగారం దొంగతనం జరిగిన సమయంలో ట్రావెన్?కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, కమిషనర్? తీసుకున్న చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. దేవస్థా నం బోర్డు అధ్యక్షుడు, ఉన్నికృష్ణన్? పొట్టికు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని తేలికగా తీసుకో లేమని తెలిపింది. దేవస్థానం మాన్యువల్ ఉల్లంఘనలపై కూడాఅనుమానాలు ఉన్నాయని చెప్పింది.



https://epaper.peoplesnews.co.in పీపుల్స్ న్యూస్ సోమవారం 11. 9. 2023 11

# మీకు కూడా గోర్లు కొరికే అలవాటు ఉందా



[illegible]

## కాఫీ/టీ తాగిన వెంటనే నీళ్లు తాగుతున్నారా?

కాఫీ, టీలు శరీరానికి శక్తినిచ్చి మనస్సును రిలాక్స్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఇలాంటి కాఫీ, టీలు తాగేటప్పుడు చాలా మంది తప్పు చేస్తుంటారు. అంటే కాఫీ లేదా టీ తాగిన తర్వాత నీళ్లు తాగడం. ఈ రకమైన అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని మీకు తెలుసా? కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో ఇప్పుడు చూద్దాం.





[illegible]

## కీళ్ల నొప్పులు తగ్గాలంటే పరగడుపున నెయ్యితో ఇలా చేయాల్సిందే?

[illegible]



శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా ఉంటే

# వెంటనే ఇవి ట్రై చేయండి..!

యూరిక్ యాసిడ్ శరీరంలో విషపూరితమైన పదార్థం. శరీరంలో ఇది పెరిగినప్పుడు కీళ్లలో వాపు, వాపు కీళ్లనొప్పులు మొదలైన సమస్యలు మొదలవుతాయి. అంతే కాదు యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కాలేయం సరిగా పనిచేయదు. మనం తినేవి కూడా శరీరంలో యూరిక్ యాసిడ్‌ని పెంచుతాయి, తగ్గిస్తాయి. అందువల్ల మీరు మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. యూరిక్ యాసిడ్ స్థాయిని సాధారణంగా ఉంచే వాటిని తినండి. కాబట్టి యూరిక్ యాసిడ్ పరిమాణం పెరిగినప్పుడు ఏమి తినాలి.? ఏమి తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.




[illegible]

# బాడీ స్ప్రే ఎక్కువగా వాడుతున్నారా... అయితే ప్రమాదమే







[illegible]

# మరణానంతరమూ జీవనం...

## అవయవాల్లో ఏవి దానం చేయవచ్చు... ఎంత మందికి ప్రాణం పోయొచ్చు?



లేని వారి ప్రాణం నిలబెట్టగలుగుతున్నది ఓ గొప్ప కార్యం. లేని ప్రాణాన్ని కాపాడే వైద్యులని సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో పోల్చింది అందుకే. వైద్యుడే కాదు ఏ విద్య తెలియని సామాన్యుడు సైతం మరణానంతరం మరణం అంచుల్లో ఉన్నవారికి మరో జీవితం ప్రసాదించొచ్చు. అంతటి అద్భుత అవకాశం కేవలం అవయవదానంతోనే సాధ్యం. అంతటి విశిష్టత కలిగిన అవయవదానం విషయమై సమగ్రాంశాలు తెలియజేసే ప్రయత్నమే ఇది.

**అవయవ మార్పిడి ఎందుకు చేయాలి?**

అవయవాలు కణాలు, కణజాలంతో నిర్మితమై ఉంటాయి. ప్రతి అవయవం ప్రత్యేకమైన పనులు నిర్వహిస్తూ ఉంటుంది. అవి అవసరానికంటే పది రెట్లు అధిక సామర్థ్యంతో ఉంటాయి. ఉదాహరణకు 80 ఏళ్ల వయసున్న వ్యక్తి గుండె... శరీరానికి అవసరమైన దానికంటే పది రెట్లు అధికంగా రక్తాన్ని పంప్ చేస్తుంటుంది. ఈ మిగులు (అదనపు) సామర్థ్యం ఏదైతే ఉందో అది వయసు పెరుగుతున్న కొద్దీ తగ్గుతూ పోతుంది. ఇలా తగ్గే వాటిలో గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు కీలకమైనవి.

ఇతర అవయవాలు కంటే కూడా వయసు పైబడుతున్న కొద్దీ వీటి సామర్థ్యం క్షీణిస్తూ పోతుంది. అంతో మిగిలిన శరీరం ఆరోగ్యంగానే ఉంటుంది. కానీ వీటి సామర్థ్యం పడిపోతుంది. ఇలా పూర్తిగా క్షీణించిపోయిన అవయవాన్ని మార్పిడి ద్వారా ఆ వ్యక్తి జీవిత కాలం పెంచొచ్చు. వయసు రీత్యానే కాకుండా ఇన్ఫెక్షన్ కొన్ని రకాల వ్యాధులు, ప్రమాదాల కారణంగా ఏదైనా అవయవం దెబ్బతినే పరిస్థితి రావచ్చు. అయితే, కొన్ని రకాల చికిత్సలతో అవయవ మార్పిడి చేయకుండా తాత్కాలికంగా పని మందగించిన అవయవాన్ని పనిచేయించొచ్చు.

ఉదాహరణకు మూత్ర పిండాలు పనితీరు దెబ్బతింటే అందుకు డయాలసిస్ చికిత్స ఒకటి. కానీ, డయాలసిస్ చికిత్స మిగిలిన శరీరంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. డయాలసిస్ చేయించుకునే వారికి కార్డియో వాస్కులర్ (గుండె జబ్బులు) వ్యాధుల ముప్పు అధికంగా ఉంటుంది. ఎందుకంటే డయాలసిస్ ప్రక్రియ రక్తంలో యూరిక్ ఆమ్లమొత్తం తగ్గిస్తుంది. మన శరీరంలో పోషకాలపై పోరాడేందుకు యూరిక్ ఆమ్లాలు ఎంతో కీలకం. అందుకే చాలా కేసుల్లో అవయవాల పనితీరు క్షీణించిపోతే ఉన్న మార్గం అవయవమార్పిడి ఒక్కటే. అంటే ఆరోగ్యవంతుడైన వ్యక్తి నుంచి అవయవాన్ని స్వీకరించి అవసరం ఉన్న వారికి అమర్చడం. దీన్ని ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ గా పేర్కొంటారు. జీవించి ఉన్న లేదా చనిపోయిన వ్యక్తి అవయవ దాత అయి ఉండొచ్చు. వీరిని డోనర్ గా పిలుస్తారు. తీసుకునే వారిని రిసిపియెంట్ అంటారు.

**ఎవరు దానం చేయవచ్చు...?**


క్యాన్సర్, హెచ్ఐవీ వ్యాధి బాధితులు, రక్తంలో లేదా శరీర కణజాలంలో వ్యాధికారక బ్యాక్టీరియా ఉన్న వారు, ఇన్ఫెక్షన్ కు గురైన వారు, గుండె, మూత్రపిండాల వ్యాధులున్న వారు మినహా ఆరోగ్యవంతులైన అందరూ అవయవాలను దానం చేయవచ్చు. జీవించి ఉండి దానం చేసే అవయవాలు ఉన్నాయి. కేవలం మరణానంతరం దానం చేసేవి ఉన్నాయి.

మూత్ర పిండాలు ● ఊపిరితిత్తులు ● గుండె ● కళ్లు ● కాలేయం ● పాంక్రియాస్ ● కార్నియా చిన్నపేగు ● చర్మ కణజాలం ● ఎముక కణజాలం ● గుండె కవాటాలు ● నరాలు ● వెయిన్ (రక్త) నాళాలు దానం చేయవచ్చు

క్యాన్సర్ పేషెంట్లు సైతం అవయవదానం చేయవచ్చు కానీ, క్యాన్సర్ ఏ రకం, వైద్య కండిషన్ ఏంటన్న దానిపై ఆధారపడి ఉంటుంది. క్యాన్సర్ బాధిత దాత నుంచి అవయవం స్వీకరించిన వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన రోగులకు వారి శరీరం కొత్త అవయవాన్ని తిరస్కరించకుండా ఉండేందుకు గాను రోగ నిరోధక వ్యవస్థను అణిచి ఉంచే (శరీరంలోకి కొత్తగా ఏదైనా ప్రవేశిస్తున్నప్పుడు అది అవయవం కావొచ్చు లేదా బ్యాక్టీరియా, వైరస్ కావొచ్చు దానిపై ఫైట్ చేసి మనల్ని కాపాడటమే రోగ నిరోధక వ్యవస్థ విధి) మందులను ఇస్తారు.

దీంతో దాత నుంచి సేకరించిన అవయవంలో ఏదైనా క్యాన్సర్ కణాలుంటే రోగ నిరోధక వ్యవస్థ వాటిపై పోరాడలేదు. దీంతో క్యాన్సర్ కణాలు విస్తరణ రిస్క్ ఉంటుంది. కనుక క్యాన్సర్ రోగుల నుంచి అవయవదానానికి మొగ్గు చూపరు. అలాగే, అనారోగ్యం అన్నది ఏదో ఒక అవయవానికి సంబంధించినది మరొకదానిపై దాని ప్రభావం లేకపోతే దానానికి ఇబ్బంది లేదు. ఏ విధమైన అనారోగ్యం, వ్యాధి, ఇన్ఫెక్షన్ అవయవదానానికి అర్హులా, కాదా? అన్నది వైద్యులు నిర్ణయిస్తారు. ఒక వ్యక్తి మరణం తర్వాత దానం అంశం వస్తుంది. కనుక చనిపోయే ముందు ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, వ్యాధుల సమాచారం ఆధారంగా తీసిన పరీక్షల తర్వాత అవయవాలు దానానికి అర్హమైనవా, కాదా? అన్నది వైద్యులు నిర్ధారిస్తారు.





జీవించి ఉన్న వారు తమ రెండు కిడ్నీల్లో ఒకటి దానం చేయవచ్చు. అలాగే, కొంత పాంక్రియాస్ (క్లోమం), ఊపిరితిత్తుల్లో కొంత భాగం, కాలేయంలో కొంత భాగం, చిన్న పేగులో కొంత భాగాన్ని దానంగా ఇవ్వొచ్చు. మిగిలినవి మరణానంతరమే. జీవించి ఉండి అవయవాలను దానం చేయాలంటే స్వీకరించేవారు తల్లిదండ్రులు, పిల్లలు, సోదరుడు లేదా సోదరి, తాత, నాయనమ్మ లేదా మనవళ్లు, మనవరాళ్లు అయి ఉండాలి. కొన్నింటికి చట్టం అనుమతించడం లేదు. కొన్ని సందర్భాల్లో స్నేహితుల నుంచి దానం స్వీకరించొచ్చు

**ఎనిమిది మందికి ప్రాణం**

ఎనిమిది అవయవాలతో ఎనిమిది మందికి ప్రాణం పోయవచ్చు. కాలేయం (1), ఊపిరితిత్తులు (2), మూత్రపిండాలు (2), గుండె (1), పాంక్రియాస్(1), చిన్న పేగు(1). టిష్యూలను చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండె కవాటాలు, రక్త నాళాలను దానం ఇవ్వడం వల్ల ఇవి అవసరమైన బాధితులు మెరుగ్గా జీవించే అవకాశం కల్పించొచ్చు

**ఆస్పత్రుల్లో పేర్లు నమోదు...**

అవయవదానం స్వీకరించే వారి పేర్లతో దాతాలు అన్ని ఆస్పత్రులు లేదా వేస్ట్ నిర్వహిస్తున్నాయి. అవయవదానానికి సమ్మతించిన వారు దానానికి సహకరించే ఆస్పత్రులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జీవన్ దాన్ సంస్థలో పేర్లను నమోదు చేసుకోవాలి. ఇలా సహకరించిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. ఎందుకంటే మరణానంతరం వారు ఆ దానానికి సమ్మతించాల్సి ఉంటుంది కనుక. అలాగే, మొత్తం శరీరాన్ని వైద్య పరీక్షల కోసం దానం చేయడానికి అంగీకరిస్తే మరణానంతరం ఆ ప్రక్రియను పూర్తి చేసేందుకు గాను ముందే ఓ వ్యక్తిని నియమించుకోవాల్సి ఉంటుంది.

**ప్రోత్సాహం...**



అవయవదానం సక్రమంగా నిర్వహించే అన్ని ఆస్పత్రులూ రిజిస్టర్ చేయించుకొని అనుసరించాలి. ట్రాన్స్ ప్లాంట్ రెగ్యులేటర్ దాన్ని పర్యవేక్షిస్తుంటుంది. మన దేశంలో కుటుంబ సభ్యుల ఆమోదమే అవయవదానానికి కీలకం అవుతుంది. అంటే కుటుంబ సభ్యుల సమ్మతి లేకుండా దానానికి అవకాశం లేదు. బ్రెయిన్ డెడ్ పేషెంట్ల దాతలూ తల్లిదండ్రులు, జీవిత భాగస్వామి ఆమోదం అవసరమవుతుంది.

**అవయవదానం సురక్షితమేనా?**

దాతల్లో హెపటైటిస్, హెపటైటిస్, క్యాన్సర్, ఇన్ఫెక్షన్ కారకాలు ఉన్నాయా, లేదా అన్నది వైద్యులు నిర్ధారించిన తర్వాతే అవయవదానం చేయాలా, వద్దా అన్నది తేలుస్తారు. దానానికి ముందుకు వచ్చిన వారికి వైద్య సమస్యలు ఉంటే వాటిని పరీక్షిస్తారు. ఇక గ్రహీత, రోగ నిరోధక వ్యవస్థ స్థితి, స్కిన్లో సరిపోతుందా, వేరే ఇతర అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకుంటారు. పిల్లలు సైతం అవయవదానం చేయవచ్చు. బ్రెయిన్ డెడ్ అయిన పిల్లల అవయవాలను వారి అవసరం ఉన్న చిన్నారులకు మార్పిడి చేసే విధానాలు కూడా జరుగుతున్నాయి. కాకపోతే తమకంటే చిన్నగా ఉన్న అవయవాలే వారికి సరిపోతాయి.


**బ్రెయిన్ డెడ్**

మెదడు పనిచేయకుండా ఆగిపోయే స్థితిని బ్రెయిన్ డెడ్ గా పేర్కొంటారు. గాయం కారణంగా మెదడు దెబ్బతిని అది పనిచేయకుండా పోతే, ఆ వ్యక్తి ఆపై ఎక్కువ రోజులు జీవించి ఉండటం అసాధ్యం. అయితే, కృత్రిమ వ్యవస్థల సాయంతో శరీరంలోని ఇతర అవయవాల పనితీరు కాపాడొచ్చు. ఇలా అవయవాలను దానం చేసే వరకు కృత్రిమ వ్యవస్థల సాయంతో వాటి పనితీరు కాపాడొచ్చు. బ్రెయిన్ డెడ్ తర్వాత గుండె, కాలేయం, కిడ్నీలు, పేగులు, ఊపిరితిత్తులు, పాంక్రియాస్ ను దానం చేయవచ్చు. కార్నియా, గుండె కవాటాలు, చర్మం, ఎముకలను సైతం మరణం పొందిన వారి నుంచే స్వీకరిస్తారు.

కార్డియాక్ డెత్ (గుండె ఉన్నట్టుండి పనిచేయకుండా పోవడం) కారణంతో మరణించిన వారి అవయవాలు మరొకరికి దానం చేసేందుకు అన్నీ వీలుపడవు. ఎందుకంటే గుండె పనిచేయకుండా ఆగిపోవడం, శ్వాస ప్రక్రియ నిలిచిపోవడం వల్ల ప్రాణం పోతుంది. దీంతో శరీర భాగాలకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ ఆగిపోతుంది. కనుక కార్డియాక్ డెత్ అయిన తర్వాత నిమిషాల వ్యవధిలోనే శరీర అవయవాలు దెబ్బతినడం మొదలవుతుంది. కనుక నిమిషాల వ్యవధిలోనే అవయవ సేకరణ చేయాల్సి ఉంటుంది.

అటువంటి సందర్భాల్లోనే వారి అవయవాలు పనికొస్తాయి. చాలా తక్కువ కేసుల్లోనే ఇది సాధ్యమవుతుంది. ఆస్పత్రిలోనే కార్డియాక్ డెత్ జరిగితే, లేదా ఆస్పత్రి సమీపంలోనే ఉంటేనే సాధ్యపడుతుంది. పైగా ఇంత స్వల్ప సమయంలో సేకరించిన కీలక అవయవాలను తగిన మ్యాచ్ అయ్యే స్వీకర్తను గుర్తించడం, అవయవ మార్పిడి చేయడం ఇవన్నీ సమయంపై ఆధారపడి ఉంటుంది. అయితే, గుండె ఆగిపోవడం వల్ల మరణించిన వారి శరీర కణజాలాలను 12 నుంచి 24 గంటల్లోపు దానం చేయవచ్చు

కానీ బ్రెయిన్ డెత్ లో మెదడు ఎలక్ట్రికల్ యాక్టివిటీ, రక్త సరఫరా నిలిచిపోతుంది. కానీ, శరీరంలో ఇతర అవయవాలకు ఇబ్బంది కలగకుండా వెంటిలేటర్, ఇతర పరికరాల సాయంతో పనిచేయించొచ్చు. కనుక బ్రెయిన్ డెడ్ కు గురైన వారి అవయవాలు దానానికి ఎక్కువగా ఉపయోగపడతాయి. బ్రెయిన్ డెడ్ అయినప్పటికీ





ఉంటుంది సమాచారం ఇలా... మరణం లేదా బ్రెయిన్ డెడ్... ఆస్పత్రిలో ఈ తరహా కేసులు నమోదైనప్పుడు ఆ సమాచారం ఆర్గాన్ ప్రొక్యూర్ మెంట్ విభాగానికి వెంటనే వెళ్తుంది. అప్పుడు ఆ విభాగం ఆధారంగా సంబంధిత వ్యక్తి అవయవదానానికి అంగీకరించి ఉన్నారా లేదా చెక్ చేస్తారు. సంబంధిత వ్యక్తి కుటుంబ సభ్యులను సంప్రదించి అవయవ సేకరణకు ఆమోదం తీసుకోవడం, వారిని ఒప్పించడం వంటివి జరుగుతాయి. అంగీకారం లభిస్తే ఆ తర్వాత వేగంగా ఏర్పాట్లు చేస్తారు. ఎంత సమయం పాటు దాత శరీరం నుంచి గుండెను బయటకు తీసిన తర్వాత దాని జీవిత కాలం కేవలం నాలుగు గంటలు. ఊపిరితిత్తులు కూడా అంతే. మూత్రపిండాలైతే 30 గంటల్లోపు మార్పిడి చేయాలి. లివర్, పాంక్రియాస్ ను అయితే సేకరించిన దగ్గర్నుంచి 12 గంటల్లోపు మరొకరిలో ఏర్పాటు చేయాలి. అందుకోసం, అన్ని సమయాల్లోనూ ఇంతే సమయం అని చెప్పలేం. కొన్ని సందర్భాల్లో ఇంత కంటే తక్కువ సమయం పాటే ఆ అవయవాలు పనితీరు మారకుండా ఉంటుంది. అందుకే దాత నుంచి అవయవాన్ని తీసిన వెంటనే ఎంత త్వరగా వీలైతే అంత త్వరితంగా దాన్ని స్వీకర్త శరీరంలో అమర్చాలి. అయినప్పటికీ శరీరాన్ని స్వీకర్త శరీరం వెంటనే అంగీకరించదు. రోగ నిరోధక వ్యవస్థ దాన్ని తిరస్కరించి దాడి చేస్తుంది. అందుకే దాన్ని బ్లాక్ చేసేందుకు మందులు ఇస్తారు. కొన్ని మందులైతే జీవిత కాలం పాటు వాడాలి. అవయవాన్ని దాత నుంచి తీసుకుని అమర్చాక కొంత పనితీరు జరిగితే అది స్వీకర్త శరీరంలో సెటిల్ అయ్యేందుకు కొంత సమయం తీసుకుంటుంది. మూత్రపిండాన్ని దాత నుంచి తీసుకుని ఏర్పాటు చేస్తే ప్రమాదమేమీ లేకుంటే వారిలో అది 9 ఏళ్ల పాటు పనిచేస్తుంది. జీవించి ఉన్న వారు ఊపిరితిత్తుల నుంచి కొంత భాగాన్ని దానం చేయవచ్చు కానీ అది తిరిగి వృద్ధి చెందదు. పాంక్రియాస్ లో కొంత భాగం దానం చేసినప్పటికీ దాతలో మిగిలి ఉండే పాంక్రియాస్ చక్కగానే పనిచేస్తుంది. అలాగే, పేగుల్లోనూ కొంత భాగం దానం చేయడం వల్ల పనితీరుకు నష్టం కలగదు. కాలేయంలో కొంత భాగాన్ని నిక్షేపంగా దానంగా ఇవ్వొచ్చు. ఇలా ఇచ్చినది తిరిగి వృద్ధి చెందుతుంది. తిరిగి కూడా వృద్ధి జరిగి, కణజాలం నిర్మితమయ్యే అవకాశం ఉన్న ఏకైక అవయవం కాలేయమే. కార్నియా అన్నది కంటిపై ఉండే పారదర్శక పొర. కంటి ప్రాథమిక దృష్టిలో భాగం ఇది. ప్రమాదం కారణంగా లేదా ఇన్ఫెక్షన్, వ్యాధి కారణంగా కంటి చూపు పోయిన వారికి కార్నియాను రీప్లేస్ చేయడం వల్ల కంటి చూపు తిరిగి వస్తుంది. కాలిన గాయాల బాధితులకు చర్మం మార్పిడి చేయాల్సి వస్తుంది. గుండె వాల్వ్ స్ సర్జరీ చేయించుకునే వారికి దాతల కవాటాలు ఉపయోగిస్తుంటారు. రక్తం, రక్తంలో ప్లేట్ లెట్స్ మూలకణాలు దానంగా ఇవ్వొచ్చు. సాధారణంగా ఆస్పత్రుల్లో మరణించిన సందర్భాల్లో ఎక్కువగా అవయవదానానికి వీలవుతుంది. వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు కనుక. బ్రెయిన్ డెడ్ అయిన కేసుల్లో ఈ చాన్స్ మరింత ఎక్కువ. మన దేశంలో ఉన్న రికార్డుల ప్రకారం పెద్దవయసున్న దాత, 63 ఏళ్ల వయసున్న మహిళ (అతి తక్కువ, అతి పెద్ద వయసులో) అవయవదానం చేయడం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు అవయవదానానికి గాను జీవన్ దాన్ ట్రస్ట్ వద్ద నమోదు చేసుకున్న వారి సంఖ్య 2017 నవంబర్ 26 నాటికి 10,557 మంది. నాగార్జున, సమంత, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియాంకా చోప్రా, [illegible] అమీర్ ఖాన్, పుల్లెల గోపీచంద్ తదితర ప్రముఖులు అవయవదానానికి ముందుకు వచ్చినవారే. మరణం తర్వాత జీవించి ఉండే అవకాశం కేవలం అవయవదానంతోనే సాధ్యం!



# నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు ఉత్కంఠ పోరులో బంగ్లాదేశ్‌కు చుక్కెదురు

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో శ్రీలంక ఎట్టకేలకు బోణీ కొట్టింది. స్వదేశంలో వరుణుడి ప్రతాపానికి మ్యాచ్‌లు సాగక సెమీస్ రేసులో వెనకబడిన లంక.. ముంబైలో మురిసింది. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో ఏడు పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. అప్పటిదాకా గొప్పగా పోరాడిన బంగ్లా ప్లేయర్లు.. చివరి ఓవర్లో చేతు లెత్తేశారు. వరిదాకా నిలబడి జట్టును గెలిపించాలనుకున్న నిగర్ సుల్తానా (77) సహా నాలుగు వికెట్లు పడడంతో బంగ్లాకు ఓటమి తప్పలేదు.వరల్డ్ కప్ ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు షాకిచ్చిన బంగ్లాదేశ్ ఆ తర్వాత నుంచి పరాజయాల బాటలోనే నడుస్తోంది. ఇంగ్లండ్, న్యూజిలాండ్‌పై చివరిదాకా పోరాడి ఓడిన బంగ్లా.. ఈసారి ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో కంగు తిన్నది. సొంతగడ్డపై ఒక్క విజయాన్ని చవిచూడని శ్రీలంక చేతిలో నిగర్ సుల్తానా టీమ్ 7 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.శ్రీలంక నిర్దేశి ంచిన 203 పరుగుల ఛేదనలో యాభై రన్స్ లోపే మూడు కీలక వికెట్లు పడినా. బంగ్లాదేశ్ మిడిలార్డర్ అద్భుతంగా పోరాడింది. కెప్టెన్ నిగర్ సు ల్తానా (77 నాటౌట్), షమీన్ అక్తర్(67 రిటైర్డ్ హర్ట్)లు గొప్పగా ఆడినా.. చివరి ఓవర్లో లంక కెప్టెన్ చమరి ఆటపట్టు అద్భుతమే చేసింది. ఇద్దరిని ఎల్బీగా ఔట్ చేసిన తను జట్టును గెలిపించింది. చివరి ఓవర్లో 9 పరుగులు అవసరం కాగా.. మొదటి బంతికే రబేయా ఖాన్ ఎల్బీగా ఔటయ్యింది. రెండో బంతికి నిహిదా అక్తర్ రనౌట్. మూడో బంతికి సుల్తానా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. అనంతరం మరుఫా అక్తర్ సైతం ఎల్బీగా ఔట్ కావడంతో లంక విబిరంలో సంబురాలు మొదలయ్యాయి. దాంతో. మెగా టోర్నీలో ఆతిథ్య జట్టు పాయింట్ల ఖాతా తెరిచింది.షోర్నా మ్యాజిక్. హాసిని ఫిఫ్టీమొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంకకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు విఫలమైనవేళ.. కెప్టెన్ చమరి ఆటపట్టు(46) కీలక ఇన్నింగ్స్ ఆడింది. పవర్ ప్లేలో హాసిని పెరీరా(85)తో కలిసి స్కోర్ 60 దాటించింది. అయితే.. ఆటపట్టును ఔట్ చేసిన రబేయా ఖాన్ బంగ్లాకు నీలాక్షి డిసిల్వా(37) సాయంతో స్కోర్ బోర్డును ఉరికించింది పెరీరా.




వీరిద్దరూ బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్ని స్కోర్ 170 దాటించారు.

# అదిరిపోయే పోస్టాఫీస్ స్కీమ్




పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతి నెలా స్థిర ఆదాయాన్ని అందిస్తుంది. భారత ప్రభుత్వం హామీతో మీ పెట్టుబడి సురక్షితం, మార్కెట్ రిస్క్ ఉండదు. సీనియర్లు, పదవీ విరమణ చేసినవా రు, గృహిణులకు ఇది అనువైనది. రూ.1,000 నుండి పెట్టుబడి ప్రారం భించి, 7.4 శాతం వడ్డీతో గరిష్టంగా రూ.15 లక్షల వరకు పొంద వచ్చు.పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌కు ఒకేసారి డిపాజిట్ చేస్తే చాలు. ఆ తర్వాత ప్రతి నెలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సీనియర్ సిటిజన్లు, పదవీ విరమణ చేసిన వ్యక్తులు లేదా గృహిణులు వంటి సాధా రణ నెలవారీ ఆదాయం కోరుకునే వారికి ఈ పథకం అనువైనది.పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌కు ఒకేసారి డిపాజిట్ చేస్తే చాలు.. ఆ తర్వాత ప్రతి నెలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సీనియర్ సిటిజన్లు, పదవీ విరమణ చేసిన వ్యక్తులు లేదా గృహిణులు వంటి సాధారణ నెల వారీ ఆదాయం కోరుకునే వారికి ఈ పథకం అనువైనదిఈ పథకంలో మీ డబ్బుకు భారత ప్రభుత్వం పోస్టాఫీసు ద్వారా హామీ ఇస్తుంది. దీని అర్థం మీ పెట్టుబడి పూర్తిగా సురక్షితం. మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. కాబట్టి మీరు తక్కువ రిస్క్, నమ్మకమైన ఆదాయ ప్రణాళిక కోసం చూస్తున్నట్లయితే, ఈ ఎంపిక ఉత్తమమైనది.ఈ పథకంలో మీ డబ్బుకు భారత ప్రభుత్వం పోస్టాఫీసు ద్వారా హామీ ఇస్తుంది. దీని అర్థం మీ పెట్టుబడి పూర్తిగా సురక్షితం. మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. కాబట్టి మీరు తక్కువ రిస్క్, నమ్మకమైన ఆదాయ ప్రణాళిక కోసం చూస్తున్నట్లయితే, ఈ ఎంపిక ఉత్తమమైనది. పోస్టాఫీస్ లో పెట్టుబడులు కేవలం రూ.1,000తో ప్రారంభించవచ్చు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు సులభంగా చేరవచ్చు. ఇది చిన్న పెట్టుబడితో స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే చిన్న పెట్టుబడిదా రులకు ఈ పథకాన్ని సురక్షితమైన ఎంపికగా చేస్తుంది.పోస్టాఫీస్ లో పెట్టుబడులు కేవలం రూ.1,000తో ప్రారంభించవచ్చు. అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు సులభంగా చేరవచ్చు. ఇది చిన్న పెట్టుబడితో స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే చిన్న పెట్టుబడిదా రులకు ఈ పథకాన్ని సురక్షితమైన ఎంపికగా చేస్తుంది.ఈ పథకం కింద రెండు రకాల ఖాతాలను తెరవవచ్చు.. సింగిల్, జాయింట్ అకౌంట్‌లు ఓపెన్ చేయవచ్చు. ఒక వ్యక్తి గరిష్టంగా రూ.9 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు, అయితే జాయింట్ ఖాతా తెరవడం వల్ల ఈ పరిమితి రూ.15 లక్షలకు పెరుగుతుంది. జాయింట్ ఖాతా ద్వారా వచ్చే నెలవారీ ఆదాయం కూడా పెరుగుతుంది, ఇది కుటుంబానికి ప్రయోజనకరంగా ఉంటుంది.ఈ పథకం కింద రెండు రకాల ఖాతాలను తెరవవచ్చు.. సింగిల్, జాయింట్ అకౌంట్‌లు ఓపెన్ చేయవచ్చు. ఒక వ్యక్తి గరిష్టంగా రూ.9 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు, అయితే జాయింట్ ఖాతా తెరవడం వల్ల ఈ పరిమితి రూ.15 లక్షలకు పెరుగుతుంది. జాయింట్ ఖాతా ద్వారా వచ్చే నెలవారీ ఆదాయం కూడా పెరుగుతుంది, ఇది కుటుంబానికి ప్రయోజనకరంగా ఉంటుంది.ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేటు సంవత్సరానికి 7.4 శాతం. రూ.5 లక్షల పెట్టుబడితో నెలవారీ ఆదాయం సుమారు రూ.3,083 అవుతుంది. రూ.9 లక్షల పెట్టుబడికి ఈ మొత్తం రూ.5,550కి పెరుగుతుంది. స్థిర, సాధారణ ఆదాయాన్ని కోరుకునే వారికి ఈ పథకం అనువైనది.ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేటు సంవత్సరానికి 7.4 శాతం. రూ.5 లక్షల పెట్టుబడితో నెలవారీ ఆదాయం సుమారు రూ.3,083 అవుతుంది. రూ.9 లక్షల పెట్టుబడికి ఈ మొత్తం రూ.5,550కి పెరుగుతుంది. స్థిర, సాధారణ ఆదాయాన్ని కోరుకునే వారికి ఈ పథకం అనువైనది.

# అడిలైడ్‌లో రోహిత్, కోహ్లీకి ఘన స్వాగతం




దాదాపు ఏడు నెలల విరామం తర్వాత టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో పాల్గొంటున్నారు. అయితే పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఇద్దరూ దారుణంగా విఫలమయ్యారు. దీంతో వీరిపై విమర్శలు వెల్లువెత్తాయి. అడిలైడ్‌లో రెండో వన్డే జరగబోతోంది.గురువారం అడిలైడ్‌లో జరగబోయే రెండో వన్డేలో గెలిస్తేనే గిల్ సేన సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉంచుకోగలదు. ఈ నేపథ్యంలో టీమిండియా క్రికెటర్లు ప్రాక్టీస్ కోసం అడిలైడ్ చేరుకున్నారు . వీరికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా కోహ్లీ, రోహిత్‌లను చుట్టుముట్టారు. విమానాశ్రయంలో వీరితో ఫొటోలు, వీడియోలు కోసం ఎగబడ్డారు. అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు, ఫొటోగ్రాఫ్‌లు ఇస్తూ రోహిత్, కోహ్లీ బస్సు వరకు వెళ్లారు.రోహిత్ బస్సు ఎక్కి కూర్చున్న తర్వాత కూడా అభిమానులు, జర్నలిస్ట్‌లు అతడిని ఫొటోలు, వీడియోలు తీస్తూనే ఉన్నారు . దీంతో రోహిత్ వారి వైపు చేయి చూపిస్తూ బస్సు ఎక్కి లోపలికి వచ్చేయండి అని నవ్వుతూ సైగలు చేశాడు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఆడిలైడ్‌లో గత రెండు వన్డేల్లోనూ ఆస్ట్రేలియాను భారత్ ఓడించింది. ఈసారి కూడా అదే ఫలితం రావాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# పండగ వేళ పసిడి ప్రియులకు గుడ్ న్యూస్



అంతర్జాతీయ పరిణామాలు, రాజకీయ అనిశ్చిత నేపథ్యంలో పెట్టుబడ ిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీంతో పసిడికి భారీ డిమాండ్ ఏర్పడింది. రోజు రోజుకీ పసిడి ధరలు పగురు గులు పెడుతూ సరికొత్త రికార్డులను నమోదు చేసింది. అయితే దీపావళి పండగకి కొంత మేర దిగి వచ్చి పసిడి ప్రియులకు ఉపశమనం కలిగించాయి. బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ధరలు తగ్గినప్పటికీ, 24 క్యారె ట్ల బంగారం ధర రూ.1 లక్ష పైన ఉంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (అక్టో బర్ 21వ తేదీ) మంగళవారం దేశీయంగా బంగారం ధర ఎలా ఉన్నదో తెలుసుకుందాం.హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరుహై దరాబాద్‌లో బంగారం ధర 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.10లు తగ్గి రూ. 1,30,680లుగా కొనసాగుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.10 తగ్గి రూ. 1,19,790లుగా కొనసాగుతోంది. దాదాపు ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ, వరంగల్, రాజమండ్రి, పొద్దుటూరు, నిజామాబాద్ లలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాననగరాల్లో నేటి ధరలుడిల్లీలో 22 క్యారెట్ల బంగారం రూ.1, 19, 940లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ. 1, 30, 830లకు చేరుకుంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1, 19, 790లకు చేరుకుంది. 24 క్యారె ట్ల బంగారం 10గ్రాముల ధర రూ. 1, 30, 680లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు చెన్నై , కోల్‌కతా, బెంగళూరు , కేరళ, పూణే వంటి ప్రధాన నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.ఈ రోజు హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో వెండి ధరవెండి ధరలు కూడా గత కొంతకాలంగా పరుగులు పెడుతోంది. వెండి వినియోగం ఎక్కువ కావడంతో పాటు వెండి ని కూడా సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో వెండి ధరలు రోజు రోజుకీ పై పైకి చేరుకుంటున్నాయి. అయితే బంగారంలో బాటలోనే పయనిస్తూ వెండి కూడా స్వల్పంగా తగ్గింది. ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాల్లో వెండి ధర ఎలా ఉన్నదో తెలుసుకుందాం. వెండి ధర కిలోకు రూ. 100 లు తగ్గి దేశ రాజధాని డిల్లీతో పాటు కోల్‌కతా,ముంబై, బెంగళూరు నేడు కిలో 1,71,900లుగా కొనసాగుతోంది. హైదరాబాద్, చెన్నై, కేరళ సహా ఇతర ప్రధాన నగరాల్లో కిలో వెండి కి 100 లు తగ్గి.. నేడు 1, 89, 900లుగా కొనసాగుతోంది.పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు బులియన్ మార్కెట్ లో ఎప్పట ికప్పుడు మారుతుంటాయి. కనుక వినియోగదారులు కొనుగోలు చేసే ధరలను మళ్ళీ ఒక్కసారి సరి చూసుకోవాల్సిందిగా కోరుతున్నాం..

# నా వల్లే ఈ ఓటమి స్మృతి మంధాన కీలక కామెంట్స్



క్రికెట్ న్యూస్: ఉమెన్స్ వన్డే ప్రపంచ కప్ 2025 టోర్నీలో భారత్ ఓటముల పరంపర కొనసాగుతోంది. తొలి రెండు మ్యాచుల్లో గెలిచిన భారత్.. ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది. ఆదివారం ఇంగ్లాండ్ తో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్ లో ఇండియా 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.ఈజీగా గెలవాల్సిన మ్యాచ్‌ను ఒత్తిడిని తట్టుకోలేక చేజేతులా చేజార్చుకుంది. గెలుపు ముంగిట చెత్త షాట్లతో భారీ మూల్యం చెల్లించుకుంది.ఇక భారత్ ఓటమిపై వైస్ కెప్టెన్ స్మృతి మంధాన(%ూaఎతీఊఱ మీఱaఅఎష్ట్రుఖుఋ%)స్పందించారు. తమ జట్టు పరాజయానికి తనదే పూర్తి బాధ్యత ఆమె తెలిపింది. తన వల్లే గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని, తన షాట్ ఎంపిక ఇంకాస్త మెరుగ్గా ఉండాల్సిందని అభిప్రాయపడింది. ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో ఓటమి పాలవ్వడంతో స్మృతి కన్నీరు పెట్టుకుంది. తదుపరి మ్యాచ్‌లో ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్త పడుతానని తెలిపింది. ఈ మ్యాచ్‌లో చాలా బలంగా కనిపించిన తమ బ్యాటింగ్..అనూహ్యంగా ఒక్కసారిగా కూలిపోయిందని ఆమె వెల్లడించింది.విజయ సమీకరణం బంతికి ఒక పరుగు ఉన్నా కూడా తాము చెత్త షాట్స్‌తో మూల్యం చెల్లించుకున్నామని విచారం వ్యక్తం చేసింది. తమ జట్టు పతనం తనతోనే మొదలైందని, కాబట్టి ఈ ఓటమికి తనదే పూర్తి బాధ్యతని స్మృతి చెప్పుకొచ్చింది. తన షాట్ సెలెక్షన్ కాస్త తెలివిగా ఉండాల్సిందని, గెలుస్తున్న సమయంలో చెత్తా షాట్స్ ఆడకుండా మ్యాచ్‌ను మరింత డీప్ తీసుకెళ్లాల్సిందని స్మృతి అభిప్రాయ పడింది.ఇంకా స్మృతి మాట్లాడుతూ...'తదుపరి మ్యాచ్ గురించి ఇప్పుడే మాట్లాడాల్సిన పనిలేదు. కానీ సెమీఫైనల్ చేరాలంటే తదుపరి మ్యాచ్ కచ్చితంగా గెలవాలి. ఈ మ్యాచ్ మాకు క్వార్టర్ ఫైనల్ లాంటిది. తదుపరి మ్యాచ్ లో విజయం సాధించేందుకు కృషి చేస్తాము. ఈ ఓటమిని మేం ఓ గుణ పాఠంగా తీసుకుంటాం.'అని స్మృతి మంధాన చెప్పుకొచ్చింది. భారత్ కుతదుపరి మ్యాచ్ లు న్యూజిలాండ్, బంగ్లాదేశ్తో జరగనున్నాయి. ఇండియా సెమీస్ కు చేరాలంటే ఈ రెండు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాలి. ఒక్క మ్యాచ్ ఓడిన సెమీస్ పై ఆశలు వదరుకోవాల్సిందేనని క్రీడా నిపుణులు చెబుతున్నారు.

# ఏఐ టెక్నాలజీతో హెచ్‌డీఎఫ్‌సీలో ఉద్యోగులను భారీగా తొలగిస్తారా




ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా ఉద్యోగాల కోతలు ఉండబోవని ఆ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో శశిధర్ జగదీశన్ వెల్లడించారు. ప్రస్తుతం బ్యాంకులో జెనరేటివ్ ఏఐ సహా పలు టెక్నాలజీకి సంబంధించిన ప్రయోగాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. వాటి ఫలితాలు 18 నుంచి 24 నెలల్లో కనిపిస్తాయని పేర్కొన్నారు. రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ వినియోగం వల్ల ఉద్యోగులను తొలగించే ప్రసక్తే లేదని తెలిపారు. ఇంకా చెప్పాలంటే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.హెచ్‌డీఎఫ్‌సీలో ఏఐ వినియోగం వల్ల ఉద్యోగులకు గొప్ప అవకాశం దక్కుతుందని సీఈవో శశిధర్ జగదీశ్ తెలిపారు. బ్యాక్‌ఎండ్ పనులు తగ్గించుకుని, ఆ సిబ్బందిని ఫ్రంట్ ఎండ్‌లో అలాగే టెక్ విభాగాల్లో ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు.ప్రస్తుతం బ్యాంకులో %ూ×%ను నిర్ణయాలు తీసుకునే సాధనంగా కాకుండా, ప్రక్రియల మెరుగుదల కోసం ఉపయోగిస్తున్నారని శశిధర్ జగదీశ్ తెలిపారు. టర్న్‌రౌండ్ టైమ్ తగ్గించడం, సేవలను సులభతరం చేయడం, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాక్‌ఎండ్‌లో సామర్థ్యం పెరిగిన తర్వాత, ఆ సిబ్బందిని నేరుగా కస్టమర్లతో మమేకమయ్యే విధానాల్లో వినియోగిస్తామని స్పష్టం చేశారు.బ్యాంకింగ్‌లో పలు ఏఐ ప్రయోగాలు సక్సెస్ కాలేకపోయినప్పటికీ వాటిలో నుంచి నేర్చుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. వచ్చే 18 నుంచి 24 నెలల్లో ఈ ప్రయోగాల ఫలితాలు కనిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ అంటే ఉద్యోగాల కోత కాదని.. బ్యాంకింగ్ రంగంలో నూతన బాధ్యతలు, సరికొత్త అవకాశాలకు నాంది అని స్పష్టం చేశారు.

# పాక్‌కు షాకిచ్చిన అఫ్గాన్ ఇండియాకు



పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆ రెండు దేశాల క్రికెట్ పై తీవ్ర ప్రభావం చూపాయి. త్వరలో పాకిస్థాన్ లో జరగాల్సిన ట్రై సిరీస్ నుంచి ఆఫ్గాన్ జట్టు తప్పు కుంటూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ వైమానిక దాడుల్లో తమ ముగ్గురు యువ క్రికెటర్లు మరణించడంతోనే ఆఫ్గాన్ ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా పాక్ కు ఆఫ్గానిస్తాన్ మరో షాకిచ్చింది. తన అండర్-19 జట్టును పాకిస్తాన్‌కు బదులుగా భారత్‌కు పంపాలని నిర్ణయించింది.

# అంతర్జాతీయ పరిణామాలే కీలకం



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మెరుగ్గా కదలాడే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పొరేట్ ఫలితాల సీజన్ మొదలైంది. జీఎస్టీ తగ్గటం, కొనుగోళ్లు పెరగటంతో కంపెనీల మార్జిన్లు పెరిగే అవకాశం ఉంది. అయితే జియో పొలిటికల్ పరిణామాలపై ఓ కన్నేయటం మంచి ది. ఎంపిక చేసుకున్న స్టాక్స్‌లోనే ట్రేడింగ్ చేయాలి. నిఫ్టీ 25,700 ఎగువన నిలదొక్కుకుంటే మూమెంటమ్ మరింత బలపడుతుంది. ప్రస్తుతం ఆటో, మెటల్స్, డిఫెన్స్, టెలికాం, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ షేర్లు జోరు ప్రదర్శిస్తున్నాయి.స్టాక్ రికమండేషన్స్‌పిడిలైట్: రెండేళ్లుగా ఎలాంటి రిటర్న్ ఇవ్వని ఈ షేరు ప్రస్తుతం పుంజుకుంటోంది. ఫిబ్రవరి నుంచి అప్‌ట్రెండ్‌లో కొనసాగుతోంది. నేపథ్యంలో లాభదాయకత పెరగవచ్చు. గత శుక్రవారం రూ.544 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.525 స్థాయిలో ప్రవేశించి రూ.650 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.505 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# పుకార్లకు ఫుల్‌స్టాప్..

## నిర్మాతపై 'ఓజీ' దర్శకుడి ప్రశంసల వర్షం




'ఓజీ' చిత్ర దర్శకుడు సుజీత్, నిర్మాత డీవీవీ దానయ్య మధ్య విభేదాలు తలెత్తాయంటూ గత కొంతకాలంగా ఇండస్ట్రీ వర్గాల్లో జరుగుతున్న ప్రచారానికి సుజీత్ తన సోషల్ మీడియా పోస్టుతో ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. తమ మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవని చెబుతూ, నిర్మాత దానయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది."ఓజీ సినిమా గురించి బయట చాలామంది రకరకాలుగా మాట్లాడుకుంటారు. కానీ ఒక ప్రాజెక్ట్‌ను ప్రారంభం నుంచి ముగింపు వరకు నడిపించడానికి ఏం అవసరమో కొందరికి మాత్రమే అర్థమవుతుంది. ఆ విషయంలో నన్ను నమ్మి, నాకు అండగా నిలిచిన నా నిర్మాత దానయ్య గారికి, నా టీమ్‌కు మాటల్లో చెప్పలేనంతగా రుణపడి ఉంటాను" అని సుజీత్ తన పోస్టులో పేర్కొన్నారు.అయితే, సుజీత్ ఉన్నట్టుండి ఈ పోస్ట్ పెట్టడం వెనుక బలమైన కారణం ఉందనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి, సుజీత్ తన తదుపరి చిత్రాన్ని హీరో నానితో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే చేయనున్నట్లు గతంలో ప్రకటించారు. కానీ, కొద్ది రోజుల క్రితం ఈ ప్రాజెక్ట్ నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై లాంఛనంగా ప్రారంభమైంది. ఈ అనూహ్య మార్పుతోనే సుజీత్‌కు, దానయ్యకు మధ్య దూరం పెరిగిందని, అందుకే నిర్మాణ సంస్థ మారిందనే పుకార్లు షికారు చేశాయి.ఈ రూమర్లకు బలం చేకూర్చేలా 'ఓజీ' నిర్మాణ సమయంలోనూ ఇద్దరి మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయని వార్తలు వినిపించాయి. ఈ ఊహాగానాల నేపథ్యంలోనే, తన నిర్మాతతో ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేసేందుకే సుజీత్ ఈ పోస్ట్ పెట్టారని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా, బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించిన 'ఓజీ' సినిమా ఈ నెల 23 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.



# కళ్యాణ్ రామ్ సర్‌ప్రైజింగ్ లుక్ అదుర్స్

నందమూరి కళ్యాణ్ రామ్ ఈ ఏడాది 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. విజయశాంతిని ఆ సినిమాలో నటింపజేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. కమర్షియల్‌గా కళ్యాణ్ రామ్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా నటుడిగా ప్రతి సినిమాకు మంచి పేరును సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం నందమూరి కళ్యాణ్ రామ్ మంచి కథల కోసం వెయిట్ చేస్తున్నాడు. ఇప్పటికే ఆయన వద్ద ఒకటి రెండు కథలు ఫైనల్ చేసి ఉన్నాయని, వాటిని త్వరలోనే పట్టాలెక్కించేందుకు రెడీ అవుతున్నాడని సమాచారం అందుతోంది. ఆకట్టుకునే విధంగా నందమూరి కళ్యాణ్ రామ్ ఈసారి సినిమాతో రావాలని ఆశ పడుతున్నాడు. అందుకే కాస్త ఆలస్యం అయినా పర్వాలేదు అని ఈ నందమూరి హీరో వెయిట్ అండ్ సీ అన్నట్లుగా తన సినిమాను లేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నందమూరి కళ్యాణ్ రామ్ లుక్... ఈ గ్యాప్‌లో నందమూరి కళ్యాణ్ రామ్ కథలు వినడంతో పాటు ఫిజిక్ విషయంలో దృష్టి పెట్టినట్లుగా ఉన్నాడు. అందుకే తాజాగా ఆయన లుక్ ను చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అవుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గ్రీక్ గాడ్ లుక్‌లో కళ్యాణ్ రామ్ కండలు తిరిగిన బాడీతో వావ్ అనిపిస్తున్నాడు. వయసు పెరుగుతున్నా కొద్ది కళ్యాణ్ రామ్ మరింత హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడు అంటే లేడీ ఫ్యాన్స్ సైతం కామెంట్స్ చేస్తున్నారంటే ఏ స్థాయిలో ఆయన లుక్ ఉందో అర్థం చేసుకోవచ్చు. కళ్యాణ్ రామ్ తాజా మేకోవర్, ఫిజిక్ ను చూస్తూ ఉంటే వచ్చే సినిమాలో ఖచ్చితంగా మంచి సాలిడ్ కంటెంట్‌తో, సాలిడ్ లుక్‌తో కనిపించే అవకాశాలు ఉన్నాయని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా

## -రేణూదేశాయ్ వెల్లడి

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు. 'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.

# నవీన్ పోలిశెట్టి... అనగనగా ఒక రాజు




జాతిరత్నాలు తరువాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో వచ్చాడు. ఇక ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత నవీన్ నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొన్ని కారణాల వలన ఆగుతూ వచ్చింది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది అని చెప్పారు. ఆ తరువాత ఆమె ప్లేస్ ను మీనాక్షీ చౌదరి రీప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక నవీన్ తన సినిమాకు ఏ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తుందో అన్న విషయం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ భాద్యత మొత్తం నవీన్ తన భుజాల మీద వేసుకున్నాడు. ప్రతి పండగకు అందరూ తమ సినిమావైపు తిరిగి చూసేలా ప్రమోషన్స్ చేస్తాడు. మొన్న దసరాకు పల్లెటూరు వెళ్ళి అక్కడున్నవారితో సినిమా గురించి మాట్లాడి దసరా శుభాకాంక్షలు చెప్పించాడు. ఇప్పుడు దీపావళీకి కూడా మరో కొత్త కాన్సెప్ట్ తో వచ్చేశాడు. దీపావళీ టపాకాయలు అమ్ముతూ తన సినిమా గురించి చెప్పుకొచ్చాడు. అనగనగా ఒక రాజు ఫుల్ ఎంటర్ టైన్మెంట్. దీపావళీ నుంచి సంక్రాంతి వరకు ఇది పేలుతూనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా అనగనగా ఒక రాజు నుంచి మొదటి సాంగ్ ను త్వరలోనే రిలీజ్ కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ ప్రమోషన్స్ చూసి .. నిజంగా నవీన్ జాతిరత్నం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా ప్రేక్షకుల ముందకు రానుంది. మరి ఈ సినిమాతో రాజుగారు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# బాలీవుడ్ సీనియర్ నటుడు అస్రానీ కన్నుమూత



బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు గోవర్ధన్ అస్రాని కన్నుమూశారు. ఆయన వయసు 84 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అస్రానిని నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. అస్రాని మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, సహచరులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు.1941లో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జన్మించిన అస్రాని.. ప్రారంభంలో ఆల్ ఇండియా రేడియోలో వాయిస్ ఆర్టిస్ట్‌గా పనిచేశారు. అదే సమయంలో తన విద్యను పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో 1962లో ముంబయికి వెళ్లారు. అక్కడ దర్శకులు కిశోర్ సాహు, హృషికేశ్ ముఖర్జీ సలహా మేరకు పుణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు.1966లో విడుదలైన "హమ్ కహా జా రహే హై" సినిమాతో వెండితెరపై తొలి అడుగుపెట్టిన ఆయన, 1967లో వచ్చిన "హరే కాంచ్ కీ చూడియా"తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, "షోలే" సినిమాలో ఆయన పోషించిన జైలర్ పాత్ర ఆయనకు విశేషమైన పేరు తెచ్చిపెట్టింది.సుదీర్ఘ సినీ ప్రస్థానంలో

# అమ్మాయిల తరపున వకాల్తా పుచ్చుకున్న రష్మిక..!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'థామా' సినిమాతో నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆయుష్మాన్ ఖురాన హీరోగా నటించిన ఈ హర్రర్ థ్రిల్లర్ మూవీపై అంచనాలు పెరిగే విధంగా రష్మిక మందన్న గత రెండు వారాలుగా ప్రచారం చేసిన విషయం తెల్సిందే. ఇదే సమయంలో రష్మిక తన రాబోయే సినిమాల గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. కానీ థామా సినిమా ప్రమోషన్ సమయంలో అయినా రష్మిక తన వివాహ నిశ్చితార్థం గురించి ఓపెన్ అవుతుందని అంతా భావించారు. కానీ రష్మిక ఆ ప్రశ్నలు రాకుండానే చాలా జాగ్రత్త పడింది. మీడియా సమావేశంలో ఆ విషయాల గురించి ప్రస్తావించిన సమయంలో మౌనంగా నవ్వుతూ ఉండి పోయింది. దాంతో రష్మిక మందన్న, విజయ్ దేవరకొండల యొక్క వివాహ నిశ్చితార్థం గురించి ఇంకా క్లారిటీ రాలేదు అని అభిమానులతో పాటు అంతా ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉన్న విషయం తెల్సిందే. రష్మిక మందన్న థామా సినిమా రిలీజ్ తాజాగా రష్మిక మందన్న ఒక చిట్ చాట్‌లో ప్రేమ విఫలం, ఆ సమయంలో ఇద్దరూ పడే బాధ గురించి మాట్లాడింది. చాలా మంది లవ్ బ్రేకప్ సమయంలో ఎక్కువగా అబ్బాయిలు బాధ పడుతారు, వారే చాలా కాలం పాటు అందులో నుంచి బయటకు రాలేక పోతారు, ఆత్మహత్యలు చేసుకుంటారు, దారుణాలకు వడిగడుతారు అంటూ ప్రచారం ఉంది. పలు సర్వేల్లోనూ అదే విషయం వెల్లడి అయింది. కానీ రష్మిక మాత్రం అందుకు విరుద్ధంగా చెప్పుకొచ్చింది. ప్రేమ విఫలం అయిన సమయంలో అబ్బాయిలు మాత్రమే బాధ పడుతారు అంటూ ఉన్న ప్రచారంను ఆమె కొట్టి పారేసింది. అబ్బాయిలు ఎక్కువగా బాధ పడుతారు అంటే తాను ఒప్పుకోను అంది. అబ్బాయిలకు ఏమాత్రం తగ్గకుండా, వారి రిలేషన్‌షిప్ విషయంలో అమ్మాయిలు కూడా చాలా సీరియస్‌గా ఉంటారని రష్మిక మందన్న తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది.లవ్ ఫెయిల్యూర్‌పై రష్మిక మందన్న ఇంకా రష్మిక మందన్న మాట్లాడుతూ... అమ్మాయిలు బాధను వ్యక్తపరిచేందుకు మార్గాలు లేవు అన్నట్లుగా చెప్పుకొచ్చింది.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com